www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

twitter aashithanews | akshithatelugudaily

బుధవారం, జనవరి 14, 2026 | సంపుటి : 16 సంచిక : 53 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్







## పంచాయతీలకు సంక్రాంతి

**రూ.277 కోట్లు విడుదల**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : సంక్రాంతి పండుగ రోజు గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ రూ. 277 కోట్ల నిధుల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులు సోమవారం మిగతా 2లో..

# సంస్కృతికి చిహ్నం పతంగుల పండుగ

## శతాబ్దాల చరిత్ర కైట్ ఫెస్టివల్

**ఆకాశంలో రంగుల కళ**

**అట్టహాసంగా అంతర్జాతీయ పతంగుల, మిఠాయిల పండుగ**

**ప్రారంభించిన మంత్రులు**

**జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్**

**సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి**

**పర్యాటక రంగంతో ఉపాధి కల్పనే లక్ష్యం**

**మంత్రి జూపల్లి కృష్ణారావు**





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : హైదరాబాద్ నగరంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ పతంగుల, మిఠాయిల పండుగ మంగళ వారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, శతాబ్దాల చరిత్ర కలిగిన పతంగుల పండుగ, మన సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణ కోసం ప్రభుత్వం ఇలాంటి ఉత్సవాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ దేశాల, రాష్ట్రాల నుండి తరలివచ్చి ఎగురవేస్తున్న రంగురంగుల పతంగులు ఆకాశాన్ని మురిపిస్తున్నాయని పేర్కొన్నారు. తన చిన్నతనంలో పతంగులు ఎగురవేసిన మధుర జ్ఞాపకాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గాలిపటాల తయారీని హైదరాబాద్‌లోనే పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు మిగతా 2లో..

## ఉగాదికి సనత్ నగర్ టిమ్స్ రెడీ

**వైద్యారోగ్య శాఖలో త్వరలో ఖాళీల భర్తీ**

**జాబ్ నోటిఫికేషన్స్ కు రెడీ**

**మంత్రి దామోదర**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : నిరుద్యోగులకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గుడ్ న్యూస్ చెప్పారు. వైద్యారోగ్య శాఖలో త్వరలోనే మరిన్ని జాబ్ నోటిఫికేషన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరోగ్య శాఖలో గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని.. ఇంకో 7 వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ అవుతున్నాయని చెప్పారు. మంగళవారం సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను మిగతా 2లో..

## పుర పోరుకు తుది జాబితా

**మహిళా ఓటర్లే అధికం**

**ఓటర్ల తుది జాబితా విడుదల**

**కార్పొరేషన్లలో 52,43,023 మంది**

**26,80,014 మంది మహిళా ఓటర్లతో అగ్రస్థానం**

**నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు**




హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు మిగతా 2లో..

## భోగ భాగ్యాలతో తులతూగాలి

**తెలుగు ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు: సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : తెలుగు ప్రజలందరికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలన్నీ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి చేరాలనేది తమ సంకల్పమని ముఖ్యమంత్రి అన్నారు. వ్యవసాయంతో పాటు పరిశ్రమలు, ఉత్పత్తులు, సేవల రంగంలో తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగతి సాధిస్తుందనే నమ్మకం తనకుందని అన్నారు. తెలంగాణ రైజింగ్? 2047 విజన్? సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మిగతా 2లో..

## 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

**19న మేడారం పనులకు**

**సీఎం ప్రారంభోత్సవాలు**

**19న రాత్రికి దావోస్‌కు రేవంత్**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజధాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల మిగతా 2లో..

## అగ్నిగుండం చేస్తే.. మళ్ళీ నెట్టేస్తర్

**ఓటమి తాళలేక పిచ్చి ప్రేలాపనలు**

**బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి ధ్వజం**



సత్తుపల్లి, అక్షిత ప్రతినిధి : పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81 మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రోడ్డు మీద పిచ్చి కుక్క కరిస్తే ఎలా మిగతా 2లో..



## సజ్జనార్‌తో సిట్

**సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం**

**ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు**

**డిజిపి శివధర్ రెడ్డి ఉత్తర్వులు**

02

## కుంభమేళాకు మించి మేడారం జాతర

**రూ.250 కోట్ల నిధులతో పనులు**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ**

**మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మిగతా 2లో..

## దుబ్బాకలో కాంగ్రెస్ జోష్

**పుర పోరులో సత్తా చాటుతాం**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

02



## కుక్క కరిస్తే పరిహారం ఇవ్వాల్సిందే

**వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే**

**వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే**

**ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు**



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి : వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం మిగతా 2లో..

## గాంధీ పేరుతో కాంగ్రెస్ లొల్లి

**కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**

**కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం**

**కేంద్రమంత్రి బండి సంజయ్**



కరీంనగర్, అక్షిత ప్రతినిధి : ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు.వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## సజ్జన్నార్‌తో సిట్

**సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం**

**ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు**

**డిజిపి శివధర్ రెడ్డి ఉత్తర్వులు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఎఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానల్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

## పుర పోరుకు తుది జాబితా

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

## అగ్నిగుండం చేస్తే.. మళ్ళీ నెట్టేస్తర్

(మొదటి పేజీ తరువాయి)

పిచ్చెక్కినట్లు వాగుతారో.. అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

**మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే గతి!**

గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 69 శాతం సీట్లు గెలిచి కాంగ్రెస్ తన జైత్రయాత్రను చాటింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కుక్క కరిస్తే పరిహారం ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. కు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల

దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

## సంక్రాంతి శోభతో సంతోషాలు వెల్లివిరియాలి

**బిఆర్ఎస్ అధినేత కేసిఆర్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలతో, మూడు రోజులపాటు సంక్రాంతి వైభవం కొనసాగుతుందని అన్నారు. ఈసందర్భంగా పల్లెలన్నీ రంగవల్లులు, గొబ్బెమ్మలతో నిండి ప్రకృతి రమణీయతను సంతరించుకుంటాయని కేసీఆర్ తెలిపారు. సంక్రాంతి శోభతో రాష్ట్రవ్యాప్తంగా సంతోషాలు వెల్లివిరుస్తాయని అన్నారు. దక్షిణం నుంచి ఉత్తరాయనానికి సూర్యుడు ప్రవేశించే మకర సంక్రాంతి పర్వదినం, హిందూ శాస్త్ర పురాణాల్లో ప్రత్యేకతను సంతరించుకున్నదని కేసీఆర్ తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన వ్యవసాయాభివృద్ధిని ఈ సందర్భంగా స్మరించుకున్న కేసీఆర్ , రాష్ట్ర వ్యవసాయరంగం, రైతాంగ సంక్షేమం తిరిగి గాడినపడి, తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## కవితను కాంగ్రెస్‌లో చేర్చుకోం

**బిఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్ లేదు...రాదు**

**కేసిఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం**

**పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదే లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్ల ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చి చెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు.

# కుంభమేళాకు మించి మేడారం జాతర

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు



ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు, సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్‌ఓడీలతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణరావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు.

## ఉగాదికి సనత్ నగర్ టిమ్స్ రెడీ

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది నాటికి సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభిస్తామని చెప్పారు. హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని.. ఎలక్ట్రికల్ వర్క్స్ కొన్ని పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర ఎక్విప్‌మెంట్ ఏర్పాటు కూడా చివరి దశలో ఉందన్నారు. ఇప్పటికే అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎంఆర్‌ఐ వంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పూర్తయిందని తెలిపారు. మాది ప్రచార ఆర్భాటం ఉండదని.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే మా ఆరాటమని పేర్కొన్నారు. అన్నిరకాలుగా పూర్తి స్థాయి



సౌకర్యాలతో ఉగాది నాటికి పేషెంట్లకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. వెయ్యి బెడ్ల ఈ హాస్పిటల్‌లో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుందని.. ఇక్కడే అవసరమైన రీసెర్చ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఇక్కడే అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అన్నిరకాల అవయవమార్పిడి సర్జరీలు చేసేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో తెస్తున్నామన్నారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత ఉండదని తెలిపారు.

## దుబ్బాకలో కాంగ్రెస్ జోష్

**పుర పోరులో సత్తా చాటుతాం**

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గతంకంటే దుబ్బాకలో కాంగ్రెస్ జోష్ కనిపిస్తోంది..ఆ ప్రాంతంలో మెజార్టీ సర్పంచులను కాంగ్రెస్ గెలుచుకుంది.. అదే జోష్ లో మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధించి దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు మంత్రి వివేక్



వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వంలో దుబ్బాకలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రూ.15 కోట్లతో దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలకు రూ. 50 లక్షల చొప్పు న నిధులు కేటాయించామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు మంత్రి వివేక్. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నాం.. అర్హత కలిగి ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేశామన్నారు. రైతులకు 2లక్షల రుణమాఫీ పూర్తి చేశామన్నారు. రుణమాఫీ కాని వారు ఎవరైనా ఉంటే వారి పేర్లు ఇస్తే రుణమాఫీ చేయిస్తానని హామి ఇచ్చారు.

## గాంధీపేరుతో కాంగ్రెస్ లొల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు.

కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో



కరీంనగర్ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, అమృత్ తదితర వివిధ కేంద్ర పథకాల ద్వారానే కరీంనగర్ అభివృద్ధి జరుగుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారని అందుకే ఈసారి కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నేతలు బీజేపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిక్కెట్ల కేటాయింపులో కాషాయ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు ఆయన. అవినీతి ఆరోపణలు లేదా రౌడీషీట్లు ఉన్నవారిని పార్టీలోకి తీసుకోమని తేల్చిచెప్పారు. గతంలో కేసీఆర్ తన ఇష్టానుసారంగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం కుటుంబ ఆస్తులు పంచినట్లే జిల్లాల ఏర్పాటు చేశారని ఆరోపించారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్‌కు ఎందుకు అక్కసు అని ప్రశ్నించిన బండి సంజయ్, గ్రామాల్లో ఆస్తులు నిర్మించడం తప్పా..? రైతులకు మేలు చేసే పథకం కాదా..? తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు వస్తుంటే వద్దంటారా..? అంటూ నిలదీశారు. వీబీజీ రామ్ జీ పథకం కావాలా..? వద్దా..? కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకుతుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## భోగ భాగ్యాలతో తులతూగాలి

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## పంచాయతీలకు సంక్రాంతి




(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీలకు రూ.277 కోట్ల నిధులను వెంటనే విడుదల చేశారు. సోమవారం ప్రజాభవన్ లో ఆర్థిక శాఖ అధికారుల ముఖ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.

## సంస్కృతికి చిహ్నం పతంగుల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి అవకాశాలు పెంచే ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజలు తమ బిజీ జీవితంలో కనీసం నెలకు రెండు రోజులైనా పర్యాటక ప్రదేశాలను సందర్శించాలి. దీనివల్ల మానసిక ఉల్లాసంతో పాటు, స్థానిక కళాకారులకు, వ్యాపారులకు ఆర్థికంగా చేయూత లభిస్తుంది" అని మంత్రి పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఫెస్టివల్‌ను ప్రజలందరూ సందర్శించి విజయవంతం చేయాలని కోరుతూ, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రాష్ట్రాల మిఠాయిల స్టాళ్లను మంత్రి జూపల్లి సందర్శించి, రుచులను ఆస్వాదించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం.డి క్రాంతి వల్లూరి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహ రెడ్డి, హెరిటేజ్ డైరెక్టర్ అర్జున్ రావు, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్ డి సోలంకి, క్లిక్ ప్రతినిధులు లింబీ బెంజిమన్, పరమానంద శర్మ , అభిజిత్, తదితరులు పాల్గొన్నారు.

## 18న మేడారంలో కేబినేట్ భేటీ ?



(మొదటి పేజీ తరువాయి)

ఇదే ప్రథమం. అయితే సీఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :**





నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆస్పత్రి లోపల, బయట ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు.మంగళవారం అయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేశారు. మాత, శిశు సంరక్షణ కేంద్రంలో ఓపి, స్కానింగ్, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. వివిధ చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి స్కానింగ్ చేస్తారని ? ఇన్ పేషెంట్లు? ఔట్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పక్కనే ఉన్న దివ్యాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని, రోగుల సహాయకులు వేచి ఉండే గదిని తనిఖీ చేశారు. వెయిటింగ్ హాల్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, టాయిలెట్స్ ప్రతిరోజు శుభ్రపరచాలని, వెయిటింగ్ హాలుకు బోర్డు ఏర్పాటు చేయాలని శానిటేషన్ ఇంచార్జిని ఆదేశించారు. ధ్రువపత్రానికై యూడిఐడి కేంద్రానికి వచ్చిన నార్కెట్ పల్లికి చెందిన సైదమ్మ ,తుమ్మడం గ్రామానికి చెందిన నాగరాజులతో ఆయన మాట్లాడి ఎప్పుడు వచ్చారని? ఏ రోజు స్లాట్ ఇచ్చారని? యు డి ఐ డి లో ధ్రువపత్రాల జారీ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. 823 మందికి స్కానింగ్ నిర్వహించినప్పటికీ, పరీక్షలు నిర్వహించడం, ధ్రువపత్రాలు జారీ చేయడం ఉందని యుడిఐడి ఇంచార్జి తెలుపగా, కేసులు పెండింగ్ లో లేకుండా చూడాలని, పని వేగవంతం చేయాలని, పెండెన్సీ తగ్గించాలని ఆదేశించారు. దివ్యాంగుల ధ్రువపత్రాల జారిపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి ఎప్పుడు వాటిని పేషెంట్లకు అందుబాటులో ఉంచాలని, రోజు రెండుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

అనంతరం క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి స్కిన్, ఓపి ,ఫిజియోథెరపీ విభాగాలను తనిఖీ చేశారు. అలాగే ఫిజియోథెరపీ కోసమై వచ్చిన హుజూర్నగర్ సమీపంలోని కాల్వపల్లికి చెందిన నాగయ్యతో మాట్లాడరు. బిపి ఎక్కువగా ఉందని, పక్షవాతం లక్షణాలు ఉన్నందువల్ల ఆసుపత్రికి వచ్చానని చెప్పగా ఎప్పటికప్పుడు బీపీ తెలుసుకోవాలని, పక్షవాతం వంటివి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తాగుడు వంటివి మానేయాలని, మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి క్యాంటీన్ ను తనిఖీ చేసి అక్కడ ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్సోర్సింగ్ సిబ్బంది హాజరు ను పరిశీలించారు. క్యాంటీన్ ద్వారా రోగులకు,డాక్టర్లకు అందిస్తున్న భోజనం పై వాకబు చేశారు .కొంతమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు,సిబ్బంది అందరూ సమయం ప్రకారం విధులకు హాజరు కావాలని, ఆలస్యంగా వచ్చిన వారందరికీ మేమోలు జారీ చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ నేత నరసింహారావును ఆదేశించారు. కాగా క్యాంటీన్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని సూపరింటీండెంట్ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.

జిల్లా కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటీండెంట్ నేత నరసింహారావు డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, డాక్టర్ స్వరూప, డాక్టర్ వందన తదితరులు ఉన్నారు.

## భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

భోగి సంక్రాంతి కనుమ పండుగల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా పచ్చని తోరణాలు రంగవల్లులతో పండుగ సంబరాలు వెల్లివిరియాలని ప్రజలంతా ఆనందాన్ని పంచుకుంటూ ఈ పర్వదినాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడి పంటలతో రైతులు సంతోషంగా ఉండాలని కార్మికులు ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో భోగభాగ్యాలు పొందాలని కోరుకున్నారు. సాంప్రదాయ పూజలు కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుంటూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం శాంతి సమృద్ధి నిండాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ నామ తన శుభాకాంక్షలను తెలిపారు.

## కిష్టంపేట గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంకిష్టంపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి పంజాల జ్యోతి మల్లేశంఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించరు. మురికి కాలువలను శుభ్రం చేసి నిల్వ ఉన్న చెత్తను తొలగించారు. సర్పంచ్ పంజాల జ్యోతి మల్లేశం మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాలు శాస్త్రి,ఉప సర్పంచ్ శ్రీలత,మరియు వార్డు మెంబర్లు తలారి యాదయ్య, కోడిశెల రజనీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనదారులకు రోడ్ సేఫ్టీపై అవగాహన



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామంలో హుస్నాబాద్ ఏసిపి చేర్యాల సిఐ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని మోటార్ వాహనదారులకు మరియు ప్రజలకు రోడ్ సేఫ్టీ కి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ సదానందం మరియు చేర్యాల సిఐ బానోతు రమేష్ మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ కి సంబంధించిన ముఖ్యమైన అంశాలు హెల్మెట్ ధరించడం గురించి, డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవాళ్లే వాహనం నడపాలి, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలి, మద్యం మత్తులో గాని ఇతర ఏ మత్తు పదార్థాల తీసుకొని డ్రైవింగ్ చేయకూడదు అనే ముఖ్యమైన అంశాల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ నవీన్ మరియు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోగారం గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలం బోగారం గ్రామంలో సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలకు గ్రామ మహిళలు ఆడపడుచులు ముగ్గుల పోటీలలో పాల్గొనగా గ్రామ సర్పంచ్ కునూరు సాయి కుమార్ ప్రారంభించారు. ఉత్తమముగ్గులు వేసిన వారికి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇచ్చారు. పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు ఇచ్చారు, అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు, గంగిరెద్దులతో విన్యాసాలు, హరిదాస్ విన్యాసాలు, బోగిమంటలు వేసి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు, అనంతరం ప్రథమ బహుమతి పొందిన ఏఎంఎస్ రెడ్డి 5116 /- నగదు బహుమతి గెలుపొందారు. ద్వితీయ బహుమతి పొందిన గోగు అండాలు 2116 రూపాయలు నగదు బహుమతి దక్కించుకున్నారు. తృతీయ బహుమతి 1016 /- రూపాయల నగదు బహుమతి బద్దులమధులిక దక్కించుకున్నారు. కన్సోలేషన్ బహుమతులు రాపోలు భాగ్య 1016/- రూపాయల నగదు బహుమతి దక్కించుకున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు భోగారం తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్ పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, వార్డు మెంబర్స్ గోగు ప్రమీల రమేష్ యాదవ్, మేడి ఆంజనేయులు దేవి, నేరటి మానస సురేష్ యాదవ్, కడారి పావని పాపయ్య,గోగుసురేష్ ,వనం అండాలుయాదగిరి,మహిళాసంఘాల అధ్యక్షురాలు, పబ్బు జ్యోతి, వి బి కే భోగ సంధ్య, అంతటి ధనమ్మ, గోగు లలిత, గ్రామ మహిళలు యువతులు యువకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మహబూబ్ నగర్ మేయర్ స్థానం బీసీలకే ఇవ్వాలి

### బీసీ సమాజ్ డిమాండ్..

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**



త్వరలో జరుగనున్న మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని బీసీలకే కేటాయించాలని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు.

బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అన్ని పార్టీలు బీసీలకు అత్యధిక కార్పొరేషన్ స్థానాలు కేటాయించాలని, 60 డివిజన్లో అత్యధిక సీట్లను కేటాయిస్తే బీసీలు తమ సత్తా ఏంటో నిరూపించి మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటామన్నారు.

గడిచిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఎలాగైతే బీసీలు అత్యధిక స్థానాలు గెలిచి జనరల్ స్థానాలలో కూడా దాదాపు 60 శాతం పైబడి సర్పంచ్ స్థానాలను గెలవడం చూస్తే బీసీ భావజాలం ఈరోజు జిల్లా వ్యాప్తంగా బలంగా ఉందన్నటానికి ఒక నిదర్శనం అన్నారు. అదే బలంతో కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బీసీలు గెలిచి తమ సత్తా ఏంటో నిరూపిస్తామని శ్రీనివాస్ సాగర్ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించి మోసం చేసిన ప్రభుత్వానికి ఏ విధంగా గుణపాఠం చెప్పమో రేపు కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మెజారిటీ స్థానాలు బీసీలకు కేటాయించకుంటే గట్టి బుద్ధి చెప్తామన్నారు. కుల సంఘ నాయకులు మాట్లాడుతూ అన్ని ప్రధాన పార్టీలు కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు బీసీలకు కేటాయించాలని మేయర్ అభ్యర్థిగా బీసీనే ప్రకటించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ గౌరవ సలహాదారులు శివార్చక విజయ కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, బీసీ సమాజ్ యువజన విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బుదిరి శేఖర్, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ ఉపాధ్యక్షుడు వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## పశువుల కొట్టాలుగా మారిన తడి పొడి చెత్త షెడ్లు

### స్వచ్ఛత లక్ష్యానికి తూట్లు

### అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



నాంపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్మించిన తడి?పొడి చెత్త షెడ్లు నేడు పశువుల కొట్టాలుగా మారాయి గత ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ షెడ్లలో చెత్త నిర్వహణ జరగాల్సిన చోట ఆవులు గేదెలు మేకలు కట్టివేయడంతో స్వచ్ఛత కార్యక్రమం పూర్తిగా నిర్వీర్యమవుతోంది.

గ్రామంలో తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి నిల్వ చేయడానికి శాస్త్రీయంగా నిర్వహించడానికి ఈ షెడ్లు ఏర్పాటు చేశారు. కానీ ప్రారంభంలో కొద్దిరోజులు మాత్రమే ఉపయోగంలోకి వచ్చిన ఈ షెడ్లు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి చెత్త సేకరణ నిలిచిపోవడం కార్మికుల కొరత గ్రామపంచాయతీలలో సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

షెడ్లలో పశువులను కట్టివేయడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. పశువుల మలమూత్రాలతో అపరిశుభ్ర వాతావరణం నెలకొని దోమలు ఈగలు విపరీతంగా పెరుగుతున్నాయి దీంతో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ నిధులతో నిర్మించిన చెత్త షెడ్లు ఈ విధంగా దుర్వినియోగం కావడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. పంచాయతీ రాజ్ శాఖ పారిశుధ్య విభాగం అధికారులు పరిస్థితిని పట్టించుకోవడం లేదని ఎక్కడా తనిఖీలు నిర్వహించకపోవడంతో షెడ్లు పశువుల కొట్టాలుగా మారాయని విమర్శిస్తున్నారు. ప్రజాధనం వృథా అవుతోందని ఇప్పటికైనా జిల్లా మండల స్థాయి అధికారులు స్పందించి నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో నిర్మించిన తడి?పొడి చెత్త షెడ్లను తిరిగి చెత్త నిర్వహణకు ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పశువులను వెంటనే తొలగించి చెత్త సేకరణను పునరుద్ధరించి స్వచ్ఛత కార్యక్రమాన్ని కఠినంగా అమలు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## గ్రామీణ క్రీడాకారులను గుర్తించటమే సీఎం కప్ లక్ష్యం : దున్న శ్రీనివాస్.

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన సీఎం కప్ 2025 రెండో ఎడిషన్ లో భాగంగా క్రీడలను విజయవంతం చేయాలని నిర్వహించిన టార్చ్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడా రంగాలకు అధిక నిధులు కేటాయిస్తూ మండల,డివిజన్,జిల్లా, రాష్ట్రస్థాయిలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్, ఎంపీఓ విజయ్ కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలరావు, నడిగూడెం పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజు, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్, పల్లపు శ్రీనివాస్ పాతకోట్ల రాము, షేక్ మౌలాన, శ్రీరాముల శ్రీను, కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, వివిధ గ్రామాల జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అతివేగం వద్దు... ప్రాణం ముద్దు

### రోడ్డు భద్రతే ప్రాణ రక్షణ

### రామన్నపేటలో సీఐ వెంకటేశ్వర్లు అవగాహన

### ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం...

### పాటించాలని వాహనదారులకు చెబుదాం..!



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ?రోడ్డు ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని, అలాగే మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని ప్రజలకు స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది శాశ్వత వికలాంగులుగా మారుతున్నారని, మరెందరో తమ ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలోప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, స్థానిక వార్డు మెంబర్, డాన్ బాస్కో పాఠశాల హెడ్‌మాస్టర్ జానీ, అలాగే పోలీస్ సిబ్బంది ఎం. సురేందర్ (ఏఎస్ఐ), కమలాకర్, మల్లికార్జున్, సత్యనారాయణ, స్వామి, నరసింహ, ప్రవీణ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐ పార్టీది

### సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుందన బోయిన రమేష్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



2026 జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో సిపిఐ బహిరంగ సభ వాలు వాలు పోస్టర్లను నాంపల్లి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తానందు మంగళవారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ వందేళ్లు శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. శతవసంత ఉత్సవాలు పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్ లో 2024 డిసెంబర్ 26న ప్రారంభమై దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహపూరితంగా జరుగుతున్నాయి ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది. భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తికై నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్ట్ పార్టీది. నాంపల్లి మండలంలో అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ గ్రామ శాఖలు జరిపి జనవరి 18 తారీఖున ఖమ్మం లో జరిగే సిపిఐ భారీ బహిరంగ సభకు మండలం నుండి వందలాదిమంది పార్టీ శ్రేణులు పార్టీ సానుభూతి పరులు మహిళలు రైతులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బారి బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో రోబోటిక్ మిషన్‌ను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జలగం ప్రసాద్

### హాజరైన పలువురు ప్రముఖులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో ఉన్న జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోకాళ్ల తొంటి మార్పిడి రోబోటిక్ మిషన్ ను బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు లు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రథమంగా మోకాళ్ళ తొంటి మార్పిడి సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా సులువైన మార్గంలో సర్జరీ చేసేందుకు రోబోటిక్ మిషన్ ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ జాబిశెట్టి గౌతమ్(ఎంఎస్) డాక్టర్ రేణుక కు అభినందనలు తెలియజేశారు. మోకాళ్ళ, తొంటి సమస్యతో బాధపడే రోగులు రోబోటిక్ సహాయంతో మార్పిడికి హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లేవారు. ఇప్పుడు రోబోటిక్ సహాయంతో చేసే మోకాళ్లు తొంటి మార్పిడి మన ఖమ్మంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు. దింతో సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద నగరాలకు వెళ్లే ప్రయాస లేకుండా తక్కువ ఖర్చుతో కూడిన మోకాళ్ళు మార్పిడి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. రోబోటిక్ సహాయంతో మార్పిడి చేసుకున్న రోగులకు ఖచ్చితత్వం తక్కువ నొప్పి వేగంగా కోలుకోవడం దీర్ఘకాలికంగా మన్నిక లభిస్తాయన్నారు. మోకాళ్ళ మార్పిడితో బాధపడే రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జాబిశెట్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావులతో పాటు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్ భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి ఆర్టీసీ వెంకటేశ్వరరావు ప్రముఖ వైద్యులు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

*చీకట్లను చీల్చి కొత్త ఆశల చిగురింత. చెడు అలవాట్లకు పాతరేసి..పాతవి గతించి ఇక కొత్త వాయేను అన్న తరహా.తెల్లవారుజామున భోగి మంటలు వేయడం ఆచారం. చీకటిని చీలుస్తూ ఆకాశమంత ఎత్తుకు లేచే అగ్నిశిఖలు కొత్త ఆశలను చిగురింపజేస్తాయి. చలిని తరిమేస్తాయి. ఆవుపేడతో చేసిన పిడకలతో భోగిమంటలు వేయడం ద్వారా వాటి నుంచి వచ్చే పొగ గాలిలోని సూక్ష్మజీవులను నశింపజేసి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. అలాగే ఇంట్లో విరిగిపోయిన చెక్కసామాను కూడా మంటల్లో వేస్తారు. ఇలా చేయడం లో.. మనలోని వెనకబడిన ఆలోచనలు, అభివృద్ధిని ఆటంకపరిచే అల వాట్లు, కోపం, ద్వేషం, స్వార్థం, కపటం వంటి మాలిన్యాలను దహింప చేయాలని, తద్వారా సర్వ శుభాలూ చేకూరతాయనేదే ఈ పండుగ ఆంతర్యం. 'మనలో, మనచుట్టూ ఉన్న వ్యర్థాలను తొలగించి కొత్త వెలుగులకు స్వాగతం పలకడమే భోగి' అని పండితులు నిర్వచిస్తుంటారు. భారతీయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రతి పండగకు పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి, సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.*

# చీకట్లు చీల్చుతూ కొత్త ఆశలు చిగురిస్తూ



చీకట్లను చీల్చి కొత్త ఆశల చిగురింత. చెడు అలవాట్లకు పాతరేసి..పాతవి గతించి ఇక కొత్త వాయేను అన్న తరహా.తెల్లవారుజామున భోగి మంటలు వేయడం ఆచారం. చీకటిని చీలుస్తూ ఆకాశమంత ఎత్తుకు లేచే అగ్నిశిఖలు కొత్త ఆశలను చిగురింపజేస్తాయి. చలిని తరిమేస్తాయి. ఆవుపేడతో చేసిన పిడకలతో భోగిమంటలు వేయడం ద్వారా వాటి నుంచి వచ్చే పొగ గాలిలోని సూక్ష్మజీవులను నశింపజేసి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. అలాగే ఇంట్లో విరిగిపోయిన చెక్కసామాను కూడా మంటల్లో వేస్తారు. ఇలా చేయడం లో.. మనలోని వెనకబడిన ఆలోచనలు, అభివృద్ధిని ఆటంకపరిచే అల వాట్లు, కోపం, ద్వేషం, స్వార్థం, కపటం వంటి మాలిన్యాలను దహింప చేయాలని, తద్వారా సర్వ శుభాలూ చేకూరతాయనేదే ఈ పండుగ ఆంతర్యం. 'మనలో, మనచుట్టూ ఉన్న వ్యర్థాలను తొలగించి కొత్త వెలుగులకు స్వాగతం పలకడమే భోగి' అని పండితులు నిర్వచిస్తుంటారు.

భారతీయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రతి పండగకు పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి, సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉ ంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాస కోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పలెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకేచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్టు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్ల)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్థిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహా పర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని

అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాత రీప్యా నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు. అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగు నీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగు భూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు. తెలుగింట భోగి సంబరాలు అంబరాన్ననీటుతాయి.

## కలిసి పని చేద్దాం.. అభివృద్ధి చేద్దాం

**కంసాన్ పల్లి - కిరాయిగుట్ట బీటి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**గిరాయిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న వీర్లపల్లి**





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :**

పార్టీలు, రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలి.. మిగతా సమయంలో పార్టీలకు అతీతంగా అందరం కలిసి నడుద్దాం.. గ్రామాలను, తండాలను అభివృద్ధి వైపు నడిపిద్దాం...అని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి -గిరాయి గుట్ట తాండ రూ. 2కోట్ల విలువైన బీటీ రోడ్డు పనులకు మంగళ వారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో అందరూ సహకరించాలని, కాంట్రాక్టర్ల ను ఇబ్బంది పెట్టకుండా వారికి సహకరిస్తే వేగంగా పనులు పూర్తవుతాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా షాద్ నగర్, కొత్తూరు మున్సిపాలిటీలను కూడా వార్డుల వారీగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు. నూతనంగా ఎన్నుకున్న సర్పంచ్లకు ఆయన అభినందించారు. త్వరలో చించోడు-కంసాన్ పల్లి మధ్యన రెండు లైన్ల బీటీ రోడ్డు ప్రారంభమవుతుందని, ఇందుకోసం మూడు కోట్లు మంజూరు అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా భీమారం-కంసాన్ పల్లి రహదారిని కూడా బాగు చేస్తామని హామీ ఇచ్చారు.

**స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

రంగారెడ్డి జిల్లా గిరాయి గుట్ట తండాలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో ప్రాధాన్యత కలిగిన పురాతన ఆలయం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం స్వామివారిని దర్శించుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ ఆలయ అభివృద్ధికి గతంలో తాము కూడా సహకరించామని, అయితే బూర్గుల రామకృష్ణారావు కుటుంబానికి చెందిన వారు ఈ ఆలయానికి అన్ని విధాల సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. తాండాకైనా, ఆలయానికైనా తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంతంగి పాలకవర్గానికి సన్మానించిన ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు



**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:**

చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామ సర్పంచ్ గా కాకి శ్రీలతసుందర్ ఉపసర్పంచ్ గా బోయ సదానందం,వార్డ్ సభ్యులు గా సప్పిడి లింగారెడ్డి,సప్పిడి ప్రభాకర్ రెడ్డి,మాదగోని పరమేశ్వరిశంకర్,బోయ హరితకిరణ్ గుండెపురం ప్రతిభనరేష్,బండ శేఖర్,అంతటి సౌజన్య ప్రవీణ్ కుమార్ గాడుదుల శ్వేతాప్రవీణ్,రత్నం శ్రీకాంత్,బొమ్మగాని రాజశేఖర్,అవనగంటి వెంకటేష్ ఎన్నికైన సందర్భంగా ఎస్సీ,ఎస్టీ ఉ పాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో అందరికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చింతల శ్రీకాంత్,మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది గుడ్డేటి పాపయ్య,మలిగె వేణు,బోడిగె లక్ష్మీపతి,బోయ వెంకటేష్,మీసాల లింగయ్య,బోయ శంకరయ్య,రొడ్డ సుగుణమ్మ,బోయ అండాలు,రొడ్డ జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# అలీంకో సేవలు అమోఘం

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:**

దివ్యాంగుల సంక్షేమానికి అలీంకో సంస్థ అందిస్తున్న సేవలు అమోఘమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రశంసించారు. మహబూబ్‌నగర్ నగరం, మెట్టుగడ్డ ప్రాంతంలో స్టేట్ హోం సమీపంలో అలీంకో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామాజిక సాధికార శిబిరానికి మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో కలిసి దివ్యాంగులకు అవసరమైన ఉచిత ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ సహాకారంతో అలీంకో సంస్థ నిర్వహిస్తున్న ఈ తరహా శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలు, పరిశ్రమలలో జరిగే ప్రమాదాలు, అనుకోని





సంఘటనల కారణంగా అవయవాలు కోల్పోయే వారి సంఖ్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, సహాయక ఉపకరణాలు సమయానికి అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలోనే అలీంకో సంస్థ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేస్తే జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల దివ్యాంగులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వ స్థాయిలోనూ, వ్యక్తిగతంగానూ తాను అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. దివ్యాంగుల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఏ అవసరం వచ్చినా దివ్యాంగులు తన క్యాంపు కార్యాలయాన్ని నిర్భయంగా సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దివ్యాంగులకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జారినా బేగం, అలీంకో డీజీఎం సంజీవ్ సింగ్, నాయకులు తిరుమల వెంకటేష్, వర్ధ రవి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రగతికి ముఖద్వారాలు ప్రతీకలు

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :**

షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముఖద్వారాన్ని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ మంగళవారం ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకుడు చీపిరి రమేష్ యాదవ్ తన తండ్రి అంజయ్య జ్ఞాపకార్థం, సోదరులతో కలిసి ఈ ముఖద్వారాన్ని ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, గ్రామాలు?పట్టణాలకు ఉన్న ప్రధాన ముఖద్వారాలు ఆయా ప్రాంతాల గౌరవం, సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయని అన్నారు. ముఖద్వారాలు గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చడంతో పాటు భద్రతాపరంగానూ ఉపయోగకరంగా ఉ ంటాయని పేర్కొన్నారు. గ్రామానికి శోభనిచ్చేలా స్వాగతతోరణం నిర్మించడం అభినందనీయమని పేర్కొంటూ చీపిరి రమేష్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగయ్య గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, పట్టణ అధ్యక్షుడు నటరాజ్, మాజీ సర్పంచ్ అశోక్‌తో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## న్యాయసేవల తరలింపుపై వినతి

**మక్తల్‌కు తరలించొద్దు**



**ఊట్కూర్, అక్షిత ప్రతినిధి :**

న్యాయ సేవలను ప్రజాభిప్రాయం లేకుండా మక్తల్ కు తరలించాలనే ప్రయత్నాలను నిలిపివేయాలని మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఊట్కూర్ మండలంకు సంబంధిత న్యాయ సేవలను నారాయణపేట కోర్టు పరిధిలోని యధావిధిగా కొనసాగించాలన్నారు. గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన కోర్టు.. భవన సముదాయం వంటివి ప్రజల న్యాయ సేవలు కొరకు నిర్మించారన్నారు. ఈ సేవలను ఇతర ప్రాంతాలకు తరలించడం వల్ల మండల రైతులు, మహిళలు, వృద్ధులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ సేవలకు సంబంధిత అన్ని కార్యకలాపాలను నారాయణపేట కోర్టు పరిధిలోనే కొనసాగించాలని తహసిల్దార్ కార్యాలయంలో ఉన్న ఆర్ఐ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# భారత్‌లో ఆడకూడదనే మీ నిర్ణయాన్ని మార్చుకోండి..





## బీసీబీని అభ్యర్థించిన ఐసీసీ..!

**న్యూఢిల్లీ:** భారత్‌లో త్వరలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ఆడడంపై ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఐసీసీ నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని బీసీసీఐ స్పష్టం చేయడంతో వేదిక మార్పు తప్పదేమో? అనిపించింది. కానీ, ఇండియాలోనే ప్రపంచకప్ ఆడేలా బంగ్లాదేశ్ బోర్డును ఒప్పించేందుకు ఐసీసీ పావులు కదుపుతోంది. ఈ మేరకు భారత్‌లో వరల్డ్‌కప్ ఆడబోమనే నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని ఐసీసీ తమను కోరిందని మంగళవారం బీసీబీ వెల్లడించింది.

టీ20 ప్రపంచకప్ కోసం ఇండియాకు తమ జట్టును పంపబోమని బంగ్లాదేశ్ బోర్డు తేల్చి చెప్పిన నేపథ్యంలో ఐసీసీ రంగంలోకి దిగింది. ఎలాగైనా బీసీబీ తమ నిర్ణయాన్ని మార్చుకునేలా చేసేందుకు ప్రయత్నిస్తోంది. మంగళవారం బీసీబీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది ఐసీసీ. 'ఈ సందర్భంగా ఇదివరకు చెప్పినట్టుగానే భద్రతా కారణాల రీత్యా భారత్‌కు తమ జట్టును పంపబోమని బంగ్లాదేశ్ బోర్డు చెప్పింది. భారత్‌లో కాకుండా ఇతర దేశాల్లో తమ జట్టు మ్యాచ్‌లు నిర్వహించాలని ఐసీసీ కోరింది.

అయితే.. ఐసీసీ మాత్రం అందుకు సిద్ధంగా లేదనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పటికే షెడ్యూల్ ప్రకటించినందున నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరింది. అయితే.. మా బోర్డు సభ్యులం మాత్రం అందుకు అంగీకరించలేదు. అయితే.. పరిష్కారం లభించేంతవరకూ చర్చలు జరపాలని ఐసీసీ, బీసీబీ అనుకుంటున్నాయి. బంగ్లా క్రికెటర్ల భద్రతకు బీసీబీ కట్టుబడి ఉంది. ఈ విషయమై అధికారులు, సిబ్బంది ఐసీసీతో సంప్రదింపులు జరుపుతున్నారు' అని బీసీబీ తెలిపింది.

### మా పరిధిలో లేనిది

'ప్రపంచకప్ మ్యాచ్‌ల కోసం మా జట్టును ఇండియా పంపించమ'ని ఐసీసీకి బంగ్లా బోర్డు లేఖ రాయడంతో మొదలైన సందిగ్ధత ఇంకా కొనసాగుతోంది. ఐసీసీ జోక్యం చేసుకుంటుందా? లేదంటే శ్రీలంకలో బంగ్లా జట్టు మ్యాచ్‌లు ఆడిపిస్తారా? అనేది తెలియడం లేదు. ఈ నేపథ్యంలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా కీలక వ్యాఖ్యలు చేశాడు. తమకు ఐసీసీ నుంచి ఎలాంటి సమాచారం అందలేదని అన్నాడు. 'టీ20 ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ జట్టు మ్యాచ్‌ల వేదికల మార్పు గురించి ఐసీసీ నుంచి మాకు ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం అందలేదు. చెన్నైలో లేదంటే ఇతర వేదికల్లో ఆ టీమ్‌ను ఆడించాలా? అనే విషయంపై ఇంకా ఐసీసీ ఏమీ తేల్చలేదు. ఈ అంశం మా పరిధిలో లేనిది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, ఐసీసీకి సంబంధించిన విషయమిది. ఒకవేళ ఐసీసీ తప్పనిసరిగా వేదికలను మార్చాలని మాకు చెబితే ఆతిథ్య దేశంగా అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతానికైతే షెడ్యూల్‌లో మార్పులేమీ లేవు' అని సైకియా వెల్లడించాడు.

### కోల్‌కతాలో 3 మ్యాచ్‌లు

పొట్టి ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ గ్రూప్ సీలో ఉంది. షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ జట్టు కోల్‌కతాలో మూడు లీగ్ మ్యాచ్‌లు ఆడాలి. ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో, ఫిబ్రవరి 8న ఇటలీతో, ఫిబ్రవరి 14న ఇంగ్లండ్‌తో లిటన్ దాస్ సేన తలపడాలి. కానీ, తాజా ఉద్రికత్తల నేపథ్యంలో బంగ్లాదేశ్ బోర్డు తమ జట్టును భారత్‌కు పంపేందుకు సుముఖంగా లేదు.

# ఆస్ట్రేలియాకు బిగ్ షాక్..




## హఠాత్తుగా వీడ్కోలు పలికిన కెప్టెన్..!

**సిడ్నీ:** ఆస్ట్రేలియా మహిళా జట్టు కెప్టెన్ అలీసా హీలీ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. పదహారేళ్ల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్టు ఆసీస్ సారథి ప్రకటించింది. స్వదేశంలో త్వరలో భారత జట్టులో సిరీస్ తర్వాత అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలుగుతానని మంగళవారం అలీసా వెల్లడించింది. పొట్టి ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియా సన్నద్ధమవుతున్నందున తాను టీమిండియాతో జరుగబోయే టీ20 సిరీస్‌లో మాత్రం ఆడబోనని ఆమె స్పష్టం చేసింది.

ఆసీస్ దిగ్గజ వికెట్ కీపర్ ఇయాన్ హీలీ మేనకోడలైన అలీసా హీలీ 19 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. 2010లో న్యూజిలాండ్‌తో సిరీస్‌లో తను తొలి మ్యాచ్ ఆడింది. వికెట్ కీపర్‌గా, విధ్వంసక ఓపెనర్‌గా జట్టులో సుస్థిర స్థానం సంపాదించుకున్న హీలీ మూడేళ్ల క్రితం కెప్టెన్సీ చేపట్టింది.

మేగ్ లానింగ్ వీడ్కోలు పలికిన తర్వాత బాధ్యతలు చేపట్టిన తన.. యాషెస్ సిరీస్‌లో 16-0తో ఇంగ్లండ్‌పై అద్భుతమైన విజయాల రికార్డు నెలకొల్పింది. హీలీ సారథ్యంలో ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్‌లో, నిరుడు భారత్‌లో ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో సెమీస్ చేరింది. ఈ 16 ఏళ్లలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పటివరకూ ఈ వెటరన్ బ్యాటర్ 162 టీ20లు, 126 వన్డేలు, 11 టెస్టులు ఆడింది. వికెట్ల వెనకాల చురుకుగా కదులుతూ టీ20ల్లో 126 మందిని ఔట్ చేసింది.

# ప్రపంచకప్ కోసం నెదర్లాండ్స్ స్క్వాడ్..



## బ్యాటింగ్ భారం మోసేది వీళ్లే..!

**న్యూఢిల్లీ:** భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచకప్ కోసం నెదర్లాండ్స్ క్రికెట్ స్క్వాడ్‌ను వెల్లడించింది. గత సీజన్‌లో జట్టును నడిపించిన స్కాట్ ఎడ్వర్డ్స్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. అనుభవజ్ఞులు, కుర్రాళ్లతో కలగలిసిన పటిష్టమైన స్క్వాడ్‌ను మెగా టోర్నీకి ఎంపిక చేశామని సెలెక్టర్లు తెలిపారు. వాండర్ మెర్వే,బస్ డ లీడే, మైఖేల్ లివిట్, జాచ్ లయన్ కాచెట్, 34 ఏళ్ల ఆల్‌రౌండర్ కొలిన్ అకెర్మన్ బ్యాటింగ్ భారాన్ని మోస్తారని హెడ్‌కోచ్ రియాన్ కుక్ పేర్కొన్నాడు.

స్క్వాడ్ ప్రకటన సందర్భంగా హెడ్‌కోచ్ రియాన్ కుక్ మాట్లాడుతూ.. గతంలో వరల్డ్‌కప్‌లు ఆడిన అనుభవం మాకుంది. అంతేకాకుండా భారత్, శ్రీలంకలో ఈమధ్య ఆడాం. వరల్డ్‌కప్ గ్రూప్‌లోని అన్ని జట్లతో ఇటీవల ఆడడం కూడా మాకు కలిసి వస్తుందని నమ్ముతున్నామని అన్నాడు. 'గత కొన్ని నెలలుగా మెగా టోర్నీకోసం మా జట్టు సన్నాహకాలు అద్భుతంగా సాగుతున్నాయి. ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది జట్టును గెలిపించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మా స్క్వాడ్‌లో అనుభవంతో పాటు ప్రతిభావంతులైన కుర్రాళ్లకు చోటిచ్చాం. గ్రూప్ దశలో మెరుగైన ప్రదర్శనతో ముందంజ వేస్తామనే నమ్మకముంది' అని కుక్ వెల్లడించాడు.

**నెదర్లాండ్స్ స్క్వాడ్ :** స్కాట్ ఎడ్వర్డ్స్(కెప్టెన్), కొలిన్ అకెర్మన్, నోహ్ క్రొఎస్, బస్ డి లీడే, ఫ్రెడ్ క్లాసెన్, కైలీ క్లెయిన్, మేఖైల్ లెవిట్, జాచ్ లయన్ కాచెట్, మ్యాక్స్ డోడ్, లోగన్ వాన్ బీక్, టిమ్ వాన్ డెర్ గుట్కెన్, రోలొఫ్ వాన్‌డర్ మెర్వే, పాల్ వాన్ ముకెర్న్, సాఖిబ్ జుల్ఫికర్.

యూరోపియన్ క్వాలిఫయర్స్‌లో అదరొట్టిన నెదర్లాండ్స్ టీ20 ప్రపంచకప్ పోటీలకు అర్హత సాధింది. ఇదే క్వాలిఫయర్స్‌లో సంచలన ఆటతో ఇటలీ తొలిసారి మెగా టోర్నీ బెర్తు సాధించింది. గ్రూప్ ఏలో ఉన్న డచ్ జట్టు లీగ్ దశలో భారత్, నమీబియా, యూఎస్ఏ, పాకిస్థాన్‌తో తలపడనుంది. ఫిబ్రవరి 7న కొలంబోలో పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది ఎడ్వర్డ్స్ బృందం.




# బిజినెస్ Business

# భారత్-అమెరికా చర్చల ఎఫెక్ట్...

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

### భారత్-అమెరికా వాణిజ్య చర్చల ముందు మార్కెట్లలో అప్రమత్తత

### స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

### 250 పాయింట్లు పతనమైన సెన్సెక్స్

### కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్టీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి

### పీఎస్‌యూ బ్యాంకింగ్, మీడియా రంగాల షేర్లు లాభాల్లో పయనం



**ముంబై:** భారత్, అమెరికా మధ్య జరగనున్న కీలక వాణిజ్య చర్చల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. ఇన్వెస్టర్లు అప్రమత్తత వహించడంతో సూచీలు పరిమిత శ్రేణిలో కదలాడాయి. ప్రధానంగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్టీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది.

ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 250.48 పాయింట్లు నష్టపోయి 83,627.69 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 57.95 పాయింట్లు క్షీణించి 25,732.30 వద్ద ముగిసింది. మంగళవారం ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు జరగనున్నాయని భారత రాయబారి సెర్గియో గోర్ సోమవారం ప్రకటించడంతో దలాల్ స్ట్రీట్‌లో ఆచితూచి వ్యవహరించే ధోరణి నెలకొంది. దీంతో ట్రేడర్లు పెద్ద ఎత్తున కొనుగోళ్లకు దూరంగా ఉన్నారు.

సెన్సెక్స్ స్టాక్స్‌లో ఎటర్నల్, టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడి సూచీలకు కొంత మద్దతు ఇచ్చాయి. అయితే, ట్రెంట్, లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ), ఇండిగో వంటి షేర్లలో నష్టాలు మార్కెట్లను కిందకు లాగాయి.

విస్తృత మార్కెట్లో మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.20 శాతం నష్టపోగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.60 శాతం లాభంతో ముగిసింది. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 0.89 శాతం, రియల్టీ ఇండెక్స్ 0.62 శాతం నష్టపోయాయి. మరోవైపు, పీఎస్‌యూ బ్యాంకింగ్, మీడియా రంగాల షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించడంతో ఆయా సూచీలు 0.78 శాతం వరకు లాభపడ్డాయి.

మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీకి 25,650, 25,600 స్థాయి వద్ద తక్షణ మద్దతు లభిస్తుందని, ఒకవేళ ఈ స్థాయిని కోల్పోతే 25,500 వరకు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే, ఎగువన 25,800?25,900 వద్ద నిరోధం ఎదురవుతుందని, దీనిని దాటితేనే 26,100 స్థాయికి మార్గం సుగమం అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# కేంద్రం హెచ్చరికలు..




## 10 నిమిషాల్లో డెలివరీ రద్దు చేయనున్న బ్లింకిట్

**న్యూఢిల్లీ:** బ్లింకిట్, జెప్టో వంటి పలు క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు 10 మినట్ డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్ (డెలివరీ ఏజెంట్లు) ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 10 నిమిషాల్లో డెలివరీ కోసం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ అంశంపై ఇటీవల కేంద్రం కూడా స్పందించింది. 10 మినట్ డెలివరీ ఫీచర్ విషయంలో ఆలోచించాల్సిందిగా సూచించింది.

దీంతో కేంద్రం సూచన మేరకు బ్లింకిట్ దిగొచ్చింది. త్వరలోనే 10 మినట్ డెలివరీ సదుపాయాన్ని తొలగించనుంది. ప్రస్తుతం అనేక ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ వంటి సంస్థలు 10 మినట్ డెలివరీ ఫీచర్ ప్రవేశపెట్టాయి. దీని ప్రకారం.. ప్రతి ఉత్పత్తిని పది నిమిషాల్లో డెలివరీ చేసేందుకు డెలివరీ ఏజెంట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఫిక్సుడ్ డెలివరీ టైం టార్గెట్ కూడా వారిని ఒత్తిడికి గురి చేస్తోంది. అలాగే వారికి ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలు కూడా ఉండటం లేదు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా గిగ్ వర్కర్స్ గత నెలలో ఆందోళన చేశారు. తమ సేవల్ని నిలిపివేశారు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవీయ స్పందించారు. జెప్టో, స్విగ్గీ, బ్లింకిట్, జొమాటో వంటి సంస్థల ప్రతినిధులతో చర్చించారు. గిగ్ వర్కర్స్ చేస్తున్న ఆందోళనను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. గిగ్ వర్కర్స్ పై ఒత్తిడి పెంచొద్దని కంపెనీలను హెచ్చరించారు.

దీంతో ఈ అంశంపై బ్లింకిట్ ముందుగా స్పందించింది. త్వరలోనే ఈ సదుపాయాన్ని తొలగించనున్నట్లు తెలుస్తోంది. కంపెనీ బ్రాండింగ్, అడ్వర్టయిజ్ మెంట్, యాప్ లలో ఈ ఫీచర్ కనిపించదు. అలాగని, తాము ఇకపై స్లో డెలివరీ చేస్తామని కాదని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు. మరోవైపు గిగ్ వర్కర్స్ రక్షణ, భద్రత, ఇతర ప్రయోజనాలకు సంబంధించి త్వరలో లేబర్ చట్టాలు మారే అవకాశం ఉంది. దీనిపై కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వం మధ్య చర్చలు జరుగుతున్నాయి.

# ఉద్యోగాల కోతకు సిద్ధమవుతున్న మెటా..

## 1500 మందిపై వేటు..?




**న్యూఢిల్లీ:** ఐటీ సహా వివిధ రంగాల్లో ఉద్యోగాల కోత కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఫేస్ బుక్ మాతృసంస్థ 'మెటా' త్వరలోనే 1500 మంది సిబ్బందిని తొలగించనుంది. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 'మెటా' గ్రూపునకు చెందిన రియాలిటీ ల్యాబ్స్ డివిజన్ అనే సంస్థ నుంచి పది శాతం సిబ్బందిని తొలగించనుంది.

ఈ కంపెనీలో దాదాపు 15,000 మంది సిబ్బంది పని చేస్తున్నారు. పది శాతం అంటే.. 1500 మంది వరకు సిబ్బందికి ఉద్వాసన పలకనుంది. 'మెటా' గ్రూపులోని వర్చువల్ అగ్యుమెంటెడ్ రియాలిటీ ఉత్పత్తుల తయారీని రియాలిటీ ల్యాబ్ నిర్వహిస్తుంది. ఇప్పటికే ఈ సంస్థ ఆక్యులస్, వీఆర్ హెడ్ సెట్ వంటి ఉత్పత్తుల్ని అందించింది. ప్రస్తుతం పలు రకాల హెడ్ సెట్స్, రే-బాన్ స్మార్ట్ గ్లాసెస్, హారిజాన్ వరల్డ్స్ ప్లాట్ ఫాం వంటి ఉత్పత్తుల్ని అందిస్తోంది. ఇక.. ఉద్యోగుల తొలగింపునకు సంబంధించి ఇప్పటికే సంస్థ సీటీవో ఆండ్ర్యూ బోస్వర్త్ కీలక ప్రకటన చేశారు. బుధవారం అందరు ఉద్యోగుల్ని మీటింగుకు పిలిచారు. ఇది ఈ ఏడాదిలోనే ముఖ్యమైన మీటింగ్ అని తెలిపారు.

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా, వ్యక్తిగతంగా హాజరుకావాలని కోరారు. ఈ మీటింగ్ తర్వాత ఉద్యోగుల తొలగింపుపై స్పష్టత రానుంది. మరోవైపు మెటా సంస్థలో మరికొన్ని కీలక మార్పుల చేసేందుకు సంస్థ అధినేత మార్క్ జుకర్ బర్గ్ సిద్ధమవుతున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# బిజెపి నాయకుడిపై దాడి పిరికి పంద చర్య

**కాంగ్రెస్ భూ కబ్జాదారులారా ఖబర్దార్..**

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్**



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్**

యాదగిరిగుట్టలో గుండ్లపల్లి భరత్ గౌడ్ అనే కాంగ్రెస్ నాయకుడు భూ కబ్జా చేస్తే భూ బాధితుని పక్షాన యాదగిరిగుట్ట బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు.భూపాదితునితో కలిసి పోలీస్ స్టేషన్ వెళ్లినందుకు పోలీసుల ముందే బిజెపి నాయకుల పై దాడి చేసిన కాంగ్రెస్ భూ కబ్జా గుండాలు..దీన్ని ఖండిస్తూ ఆత్మకూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలు చూసుకుని పేదల భూములు గుంజుకుంటామంటే పేద ప్రజల పక్షాన పోరాడుతున్న నాయకులపై దాడి చేయడం సిగ్గుమాలిన చర్య..బిడ్డ మీకే కాదు కొట్టడం మాకు కూడా తిరగబడవచ్చు కానీ..చట్టానికి లోబడి న్యాయవ్యవస్థల మీద గౌరవంతో మేము ముందుకు వెళ్తున్నాం..ప్రజలే తిరగబడితే మీరు గ్రామాలలో తిరగలేరు ఖబర్దార్ కాంగ్రెస్ భూ కబ్జాదారులారా అని దాడిని ఖండించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాగటి మచ్చగిరి,బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు సోరిపురం అరుణ,బిఆర్ఎస్ నాయకులు నాతి స్వామి,గట్టు శంకర్, గుండెగాని సత్తయ్య,గడ్డం సతీష్,హైమద్,అంజిరెడ్డి, క్రాంతి,రాజు,బిజెపి నాయకులు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# గొందళి సమాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**క్యాలెండర్ ను ఆవిష్కరించిన చైర్మన్లు గాంధీ, నిరంజన్**

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



గొందళి సమాజ్ అభివృద్ధి దిశగా కుల సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏక్నాథ్ దున్గే ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను మంగళవారం పి ఎస్ సి చైర్మన్ అరికెపూడి గాంధీ వివేకానంద నగర్ ఆయన ఆవిష్కరించారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఖైరతాబాద్లోని ఆయన కార్యాలయంలో సంఘం సభ్యుల నడుమ క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సమాజ పురోగతికి ఐక్యత, పరస్పర సహకారం కీలకమని, కుల సంఘాలు కలిసిమెలిసి పనిచేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ గొందళి సమాజ్ అభివృద్ధి కోసం రాష్ట్ర అధ్యక్షుడు ఏక్నాథ్ దున్గే నిరంతరం చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. విద్య, సంక్షేమం, సామాజిక ఐక్యత దిశగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సతీష్, తరుణ్, ప్రీతం, దత్తు రావు, టి. గురు, జి. సిద్ధు, కే. పండరీ, కే. పవన్తో పాటు గొందళి సమాజ్ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రిపురనేని జానకి బోస్ సేవా తత్పరుడు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ త్రిపురనేని జానకి బోస్ ప్రధమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న పిఆర్పిఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోత్కూరీ మధు కందుల వెంకట నరసయ్య వో పిఆర్టీయు మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి వెంటనే స్పందించే గుణం చాలా తక్కువ మందికి ఉంటుంది. అలాంటి తత్వం స్వర్గీయ త్రిపురనేని జానకి బోస్ కి ఉద్యోగం చేసుకునే రోజుల్లోనే మిత్రులకు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారంటే వారు ఎంత మహోన్నతులో మనకు తెలుస్తుంది. ప్రతి మనిషి ఇబ్బందుల్లో ఉన్న వారికి చేయూత నిచ్చినప్పుడే జానకి బోస్ కి నిజమైన నివాళి సమర్పించిన వాళ్ళం అవుతాం. వారు మన హెల్పింగ్ హాండ్స్ లో సభ్యులు కావటం మనందరికీ మార్గదర్శకం కావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోత్కూరి మధు కందుల వెంకట్ నర్సయ్య డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు జిల్లా మాజీ అధ్యక్షులు జి శంకరయ్య కొంగర పురుషోత్తం రావు కొంగర పురుషోత్తమరావు మద్దినేని ప్రసాదరావు కొత్త శ్రీనివాసరావు దండా గురవయ్య చంద్రశేఖర్ సాదు లక్ష్మణరావు నల్లమోతు సురేష్ బాబు సిరిపురం మోహన్ రావు శ్రీమతి వి నాగేంద్రమ్మ కమల వెంకటరత్నమ్మ జానకి బోస్ బాల్యమిత్రులు సహ ఉపాధ్యాయ మిత్రులు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ కాలేజ్ నుండి కలుషిత నీరు చెరువుల్లోకి రాకుండా చూడాలి

**మేడ్చల్ కమిషనర్కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**

సీఎంఆర్ కాలేజీ లోని మురుగునీటిని సుతారిగూడ, మేడ్చల్ పెద్ద చెరువులు కలుపడం వల్ల చెరువు నీరు కలుషితం అవుతుందని, చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి పరిధిలోని మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుదాంష్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత కొంతకాలంగా మా ప్రాంతంలోని సుతారిగూడ చెరువు ఎదుర్కొంటున్న తీవ్రమైన కాలుష్య సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెల్లడం జరిగిందన్నారు. సుతారిగూడ సమీపంలోని సీఎంఆర్ కాలేజీ యాజమాన్యం తమ విద్యాసంస్థ నుండి వెలువడే మురుగునీటిని ఎటువంటి శుద్ధి చేయకుండా నేరుగా సుతారిగూడ చెరువులోకి వదులుతున్నారన్నారు. ఆ వ్యర్థాలతో సుతారిగూడ చెరువు నిండి ఆ కలుషిత నీరు బయటకు వచ్చి, మేడ్చల్ పెద్ద చెరువు ప్రాంతానికి జీవనాధారమైన మేడ్చల్ పెద్ద చెరువులో కలుస్తోందని ఆవేధన వ్యక్తం చేశారు. దీనివల్ల రెండు ప్రధాన చెరువులు పూర్తిగా విషతుల్యంగా మారుతున్నాయన్నారు. ఈ కలుషిత నీటి వల్ల విపరీతమైన దుర్వాసన వస్తోందని, దోమలు, ఇతర వ్యాప్తి కారకాలు పెరిగి స్థానిక ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడింది. భూగర్భ జలాలు కూడా వాడకానికి వీలు లేకుండా పోతున్నాయని తెలిపారు.దీనిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చీర్ల రమేష్, మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చాప రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్, భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె క్రీడాకారులకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చేది సీఎం కప్..

**సూర్యాపేటలో సీఎం కప్ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్,ఎస్పీ...**



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**

గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి పల్లె నుండి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ 2025 క్రీడా పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా యువజన సర్వీసులు,క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ ర్యాలీకి జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై క్రీడా టార్చ్ వెలిగించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా సద్దుల చెరువు వరకు కొనసాగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమేనని తెలిపారు. సిఎం కప్ ?2025 పోటీలు 44 క్రీడలలో సబ్ జూనియర్, జూనియర్,సీనియర్ కేటగిరిలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామ స్థాయిలో జనవరి 17 నుండి 22 వరకు,మండల స్థాయిలో జనవరి 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు,జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుండి 14 వరకు అలాగే రాష్ట్ర స్థాయిల్లో ఫిబ్రవరి 19 నుండి 26 వరకు నిర్వహించ బడతాయని సీఎం కప్ క్రీడా పోటీలపై జిల్లా యువజన సర్వీసులు,క్రీడలు,విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో యువతకు అవగాహన కల్పించి అత్యధికంగా పాల్గొని క్రీడాకారులు వారి యొక్క ప్రతిభను మెరుగు పరుచుకోవాలని సూచించారు. అర్హత కలిగిన యువత సిఎం కప్ ?2025 పోటీల్లో పాల్గొనేందుకు బబిజీణ.బివశ్రీజీనిణజీనిజీ.ఐనీల..తిని పోర్టల్ లేదా గూగుల్ లో సిఎం కప్ అని నమోదు చేయటం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోని అవార్డులు పొందాలని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ఎస్పీ కే.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత క్రీడల యొక్క ప్రతిభను రాష్ట్ర,జాతీయ, ఇంటర్నేషనల్ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు.ఆటలు ఆడటం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢత్వం పొందవచ్చని అన్నారు.యువత చదువుతోపాటు ఆటలు, పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలలో లాంటి ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని తల్లిదండ్రులు కూడా పిల్లలను వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ క్రీడా పోటీలలో యువత పాల్గొని బహుమతులు పొంది సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటరెడ్డి,డిఎస్పి ప్రసన్న కుమార్,డిఎల్పిఓ నారాయణరెడ్డి,తహసిల్దార్ కృష్ణయ్య,ఎంపీడీవో బాలకృష్ణ, ఎంఈఓ శ్రీనివాస్,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో భాగంగా లింగాపూర్లో ముగ్గుల పోటీలు

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**

సంక్రాంతి అంటే మనకు గుర్తుకు వచ్చేవి సంక్రాంతి ముగ్గులేనని, అలాంటి సంక్రాంతి సంబరాలు తమ గ్రామంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి సంజీవయ్య అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ లో నిర్వహించిన పోటీల్లో మహిళలకు బహుమతులు అందజేశారు. తమ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడంతో పండగ వాతావరణం నెలకొన్నదని తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి సంజీవయ్య, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ విఘ్నేష్, గ్రామస్తులు ఉప్పరిపల్లి రవి, ఉప్పరిపల్లి మహేష్, నర్సింహులు, సత్తయ్య, జితేందర్, రాములు, శివ శంకర్, కోర్పతి కుమార్ లతో కలిసి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామని తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో భారీ సంఖ్యలో



మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

# మల్లారెడ్డికి వార్నింగ్ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజల్లోకి వస్తే కాంగ్రెస్ చేసిన అభివృద్ధి కనిపిస్తది**

**చేసిన అభివృద్ధిని చెప్పుకొని ఎన్నికల్లోకి పోదాం**

**ప్రజలే సరైన సమాదానం చెప్తారు**

**మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ పై చేసిన వాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇచ్చారు. మంగళవారం శామీర్ పేట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కబ్జాల కోసమే రాజకీయాలకు వచ్చిన మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో చేసిన వాఖ్యలు చూస్తే నవ్వొస్తుందన్నారు. గెలిచిన రెండు సంవత్సరాల నుండి ప్రజల్లో తిరగకపోవడం వల్ల ఆ రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలాన్ని చూడలేకపోయావన్నారు. ఏదో ఒకసారి వచ్చి సబ్జెక్ట్ లేకుండా మట్లాడడమే మల్లారెడ్డికి తెలుసన్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చిన రెండు సంవత్సరాల్లోనే రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. నియోజకవర్గానికి కేసిఆర్ ఒక్క డబుల్ బెడ్ రూ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు 2వేల ఇళ్లకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. మిగతా ఇళ్లు పూర్తి కాడానికి వచ్చాయన్నారు. మా ప్రభుత్వ హాయాంలో సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వంటి పథకాలతో ప్రజల మన్ననను పొందామన్నారు. ఎన్నికల కోసమే గ్రామాల్లో గుడులు కట్టించావని, డబ్బులు పెట్టి కుల సంఘాలను కొని ఎన్నికల్లో గెలిచావన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హా?యాంలోనే మూడుచింతలపల్లి లో కాంగ్రెస్ గెలుపును రుచి చూపామన్నారు. ఘట్ కేసర్ రైల్వే బ్రిడ్జ్ పై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మీ ప్రభుత్వ హాయాంలో బ్రిడ్జ్ పనులు పూర్తి చేయలేదు గాని, కాంగ్రెస్ వల్లే పూర్తి కాలేదని తెలుపడం ఎంతవరకు సమంజసం అన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో నిన్ను, మీ కార్యకర్తలను ఎదుర్కొంటూ మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గుర్తుకు రాని సమస్యలు కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో గుర్తుకు వస్తున్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ జోలికొస్తే సహించేది లేదని, ప్రజలే బీఆర్ఎస్ కు బుద్ది చెప్తారన్నారు. డొనేషన్లు తీసుకొని మీ కాలేజీల్లో సీట్లు ఇస్తలేవా అని చెప్పాలన్నారు. నీ జీవితమేందో మాకు తెలుసన్నారు. మీరు చేసిన అభివృద్ధి, మీము చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ ప్రజలను ఓట్లు అడుగుదామని ప్రజలే సరైన తీర్పు ఇశ్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహులు యాదవ్, డైరెక్టర్ భిక్షపతి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, మూడుచింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కంటం కృష్ణారెడ్డి, బాలకృష్ణ, గోనె మహేందర్ రెడ్డి, వంగ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల కోసం ఎల్లప్పుడూ పోరాడేది కమ్యూనిస్టు పార్టీ....

**వంద సంవత్సరాలు ఉత్సవాలు జయప్రదం చేయండి....**

**జనవరి18వ తేదీ ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు తరలిరండి.....**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ....**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

కష్టజీవులు, కార్మిక వర్గం, పీడిత తాడిత ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని సిపిఐ పార్టీ వంద సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. సత్తుపల్లిలో కార్మిక ప్రాంతాల్లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం కార్మికుల కోసం కష్టజీవుల కోసం నిరంతరం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల ఉత్సవాలు ఖమ్మంలో అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయని ఈ యొక్క ఉత్సవాలకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున కదలిరావాలని కోరారు. సత్తుపల్లిలో కార్మికుల వ్యతిరేక చట్టాలు జరిగినా సమావేశమైనా మాట్లాడేది ,అదేవిధంగా దేశం కోసం దేశంలో కష్టజీవుల కోసం ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందని అట్టి పోరాటాలను ప్రజలకు తెలియజేపి రానున్న కాలంలో సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక,కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు ఈ యొక్క సభకు 45 దేశాల ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ, మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, రామారావు,ప్రసాద్, వెంకటేశ్వరరావు,బ్రహ్మం,మస్తాన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**

రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలలో సీఐ శ్రీనాథ్ ప్రజలకు రోడ్డు భద్రతపై మంగళవారం అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, హెల్మెట్ స్ట్రాప్ సరిగా బిగించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపవద్దని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు నియమాలను పాటించడం ద్వారా ప్రాణ నష్టం నివారించవచ్చని వివరించారు. అలాగే, రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, తమ కుటుంబాలను సురక్షితంగా కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సత్తుపల్లిలో నూతన సర్పంచ్ల సన్మాన కార్యక్రమం

**పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మట్టా దంపతులు**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

సత్తుపల్లి రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు, వార్డు నెంబర్స్ కు సన్మానం చేసారు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .ఈ సందర్భంగా ప్రతి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు నెంబర్స్ ని కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎఎంసి చైర్మన్ లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు ,యూత్ కాంగ్రెస్ నేతలు,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



తమిళ నటి ఆ పార్వతి తిరువోతు ఓ సినిమా షూటింగ్ లో తనకు జరిగిన చేదు సంఘటన గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమిళ్ లో ధనుష్ హీరోగా 2013లో మరియన్ అనే సినిమా వచ్చింది. భరత్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ గురించి మాట్లాడుతూ ' నేను తమిళంలో 'మరియన్' అనే సినిమాలో నటించాను.

# ఆనాటి ఘటన గుర్తు చేసుకున్న పార్వతి తిరువోతు

షూటింగ్ మొదటి రోజు షూటింగ్ లో హీరో ధనుష్ తో లవ్ సీన్ చేస్తున్నాను ఆ సీన్ లో నన్ను పూర్తిగా నీళ్లలో ముంచేశారు. వాళ్ళు నాపై నీళ్లు పోస్తున్నారు. సీన్ సరిగా రాలేదని మళ్ళీ మళ్ళీ నీళ్లు పోస్తూనే ఉన్నారు. అప్పడు చాలా ఇబ్బంది పడ్డాను. కానీ నా చుట్టూ ఎవరూ నన్ను జాగ్రత్తగా చూసుకోలేదు. ఒకానొక సమయంలో నేను వాళ్ళ దగ్గరికి తిరిగి వెళ్లి హోటల్ కి వెళ్లి బట్టలు మార్చుకుని వస్తాను కాస్త బ్రేక్ ఇవ్వండి అని చెప్పను. వాళ్ళు కాదు అది సాధ్యం కాదు అని అన్నారు. నాకు ఇంకా ఓపిక నశించి గట్టిగా అరుస్తూ ' నేను పీరియడ్స్ లో ఉన్నాను. నేను వెళ్లాలి అని అరిచాను. వాళ్ళు ఏమనుకుంటారోనని కూడా నేను అసలు ఆలోచించలేదు. అప్పడు సెట్ లో 50 మంది ఉన్నారు. వాళ్ళలో ముగ్గురు మాత్రమే అమ్మాయిలు. అవేవి పట్టించుకోకుండా నేను వెళ్ళిపోయానన్నారు. బట్టలు మార్చుకుందామన్న అదనంగా డ్రెస్ తెచ్చుకోక పోవడంతో ఇబ్బంది పడ్డానని

# మనశంకరవరప్రసాద్.... తొలిరోజు 84 కోట్లు వసూళ్లు



'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు.

కథేంటంటే..: శంకరవరప్రసాద్(చిరంజీవి)నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్. కేంద్రమంత్రి శర్మ (శరత్ సక్సేనా) రక్షణ బాధ్యతల్ని చూస్తుంటాడు. మంత్రి కూడా శంకరవరప్రసాద్‌ని తన కుటుంబసభ్యుడిలా చూస్తుంటాడు. భార్య శశిరేఖ (నయనతార) నుంచి వరప్రసాద్.. విడిపోయిన సంగతి తెలుసుకుని, ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుతున్న తన పిల్లలతో కలిసి గడిపేలా ఏర్పాట్లు చేస్తాడు మంత్రి. పీఈటీగా ఆ స్కూల్‌లోకి అడుగుపెట్టిన శంకరవరప్రసాద్ తన పిల్లలకు చేరువయ్యాడా? అసలు భార్యతో ఎందుకు విడిపోయాడు? వాళ్ల పెళ్లి ఎలా జరిగింది? ఊహ తెలియని వయసులోనే తండ్రికి దూరమైన పిల్లలకు శంకరవరప్రసాదే తమ తండ్రి అనే విషయం ఎప్పుడు తెలిసింది?కర్ణాటకకు చెందిన మైనింగ్ బిజినెస్‌మ్యాన్ వెంకీ గౌడ (వెంకటేశ్)కీ, శశిరేఖకీ సంబంధం ఏమిటి? విడిపోయిన భార్యాభర్తలు తిరిగి కలుసుకున్నారా, లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

# ఇద్దరు భామల పాత కథకు ...కొత్త కథనం

## హాస్యోచితంగా భర్త మహాశయులకు విజ్ఞప్తి మూవీ



ఓ కుటుంబ కథని ఎంచుకుని రవితేజ చేసిన సినిమానే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సున్నితమైన కథలకు పెట్టింది పేరైన కిశోర్ తిరుమల దర్శకుడు కావడంతో రవితేజని కొత్తగా చూసే అవకాశం ఉంటుందనే ఆశ ప్రేక్షకుల్లో కలిగింది. రామ్ సత్యనారాయణ (రవితేజ), బాలామణి (డింపుల్ హయాతి) భార్యాభర్తలు. తన భర్త రామ్‌పై బాలామణికి ఎంతో నమ్మకం. తను తప్ప వేరే ప్రపంచం తెలియని మనిషి అనుకుంటుంది. తన కుటుంబానికి చెందిన వ్యాపార వ్యవహారాల్లో భాగంగా రామ్ స్పెయిన్ వెళ్లాల్సి వస్తుంది. అక్కడ అనుకోకుండా మానస శెట్టి (ఆషికా రంగనాథ్)తో బంధం ఏర్పడుతుంది. తనకి పెళ్లయ్యిందనే విషయాన్ని దాచి మరీ, తనని తాను సత్య అని పరిచయం చేసుకుని మానసకు దగ్గరవుతాడు. ఏమీ జరగనట్టే ఇంటికి తిరిగొచ్చిన రామ్ సత్యనారాయణ తనపై తన భార్య చూపిస్తున్న ప్రేమతో అప్పుడప్పుడూ అపరాధ భావానికి గురవుతుంటాడు. ఇంతలోనే స్పెయిన్ నుంచి మానస ఇండియాకి వస్తుంది. ఆమె వచ్చాక ఏం జరిగింది? ఇద్దరి మధ్య బంధం కొనసాగిందా? భార్య బాలామణికి ఈ విషయం తెలిసిందా?రామ్ అలియాస్ సత్యకు పెళ్లయ్యిందనే విషయం తెలిశాక మానస ఏం చేసింది? తదితర విషయాల్ని తెరపై హృద్యంగా చిత్రీకరించారు. ఇద్దరమ్మాయిల మధ్య నలిగిపోయిన చాలా మంది కథానాయకుల్ని, కథల్ని గుర్తు చేస్తుంది ఈ చిత్రం. కానీ, హాస్యంపై మాత్రం ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. సందర్భోచితమైన హాస్యంతో సినిమా సరదా సరదాగా సాగుతూ, మంచి కాలక్షేపాన్నిస్తుంది. కిశోర్ తిరుమల సినిమాల్లో కథానాయకులు సరికొత్తగా కనిపిస్తుంటారు. ఈ సినిమా లోనూ అదే పునరావృతమైంది. రవితేజ కొత్తగానే కనిపించారు. ఆయన లుక్, పాత్రలో ఒదిగిపోయిన తీరు, అలవోకగా ఆయన వినోదం పంచిన తీరు బాగుంది. ఆయన గత సినిమాలతో పోలిస్తే ఇది ఎంతో ఉపశమనం. స్పెయిన్ నేపథ్యంలో కథ మొదలవుతుంది. సత్య, వెన్నెల కిశోర్, సునీల్ తదితరులతో రవితేజ చేసే హంగామా బాగా నవ్విస్తుంది. మానస శెట్టి ఇండియాకి వచ్చినప్పటి నుంచి సినిమా మరింత సందడిగా మారిపోతుంది. విరామ సన్నివేశాల వరకూ సినిమా ఆసక్తికరంగా అనిపిస్తుంది. ఆ తర్వాతే కథలో సంఘర్షణ తగ్గింది. మానస శెట్టికి తోడుగా మరో శెట్టి పాత్ర తోడై సన్నివేశాలు సాగిపోతాయే తప్ప కథలో మాత్రం కొత్తగా మారేదేమీ ఉండదు. తొలి సగభాగం తరహాలోనే కథానాయకుడు ఇద్దరు హీరోయిన్ల మధ్య నలిగిపోవడం కనిపిస్తుంటుంది. కాకపోతే బాబాయ్ అంటూ త్రినేత్ర పాత్ర చేసే హంగామా కాస్త నవ్వుల డోసుని పెంచుతుంది. స్పెయినా.. పెయినా.. అంటూ కథలో కొత్త టెన్షన్ మొదలవుతుంది. దాంతో పతాక సన్నివేశాల్లో సంఘర్షణ మోతాదు పెరుగుతుందేమో అనుకుంటాం. కానీ, అందుకు భిన్నంగా ఇలాంటి సమస్యలకు ఓ కొత్త పరిష్కారాన్ని చూపించి.. కథానాయకుడితో ఓ కొత్త విషయాన్ని చెప్పించి కథని ముగించారు. చాలా సార్లు చూసినట్టుగా, అసలు ఉందా లేదా అనిపించే కథతోనే దర్శకుడు నవ్వులు పండించాడు. సోషల్ మీడియాను అనుసరించే వాళ్లను ఇందులోని సంభాషణలు మరింత అలరిస్తాయి.

# వివాదంలో యశ్ టాక్సిక్




## మహిళా కమిషన్ నోటీసులు

కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఒక మహిళా దర్శకురాలు అయ్యుండి ఇలాంటి సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు అంటూ వస్తున్న కామెంట్లను చూసి తాను ఏమాత్రం ఆశ్చర్యపోవడం లేదని, ఆ విమర్శలను తాను చాలా తేలిగ్గా తీసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.

# మీనాక్షి చౌదరి పండుగ సందడి

## అనగనగా ఒకరాజుతో మళ్లీ నేడు రాక

టాలీవుడ్‌లో 'లక్కీ హీరోయిన్'గా పేరు తెచ్చుకున్న అందాల భామ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో కొనసాగుతోంది. గత ఏడాది సంక్రాంతికి విడుదలైన 'వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఆమె, ఇప్పుడు మరోసారి పండగ సీజన్‌ను టార్గెట్ చేస్తోంది. యంగ్ హీరో నవీన్ పోలిశెట్టితో కలిసి నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' తో ఈసారి కూడా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి స్పందన తెచ్చుకోగా, ప్రమోషన్స్‌లో మీనాక్షి చౌదరి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్స్, ఇంటర్వ్యూల్లో ఆమె మాట్లాడిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో తనకు కాబోయే భర్త గురించి మాట్లాడిన మీనాక్షి చౌదరి, కొన్ని ఆసక్తికరమైన 'కండిషన్స్' పెట్టి అందరినీ నవ్వులు పూయించింది. తన భర్త డాక్టర్, నటుడు లేదా మిస్టర్ ఇండియా మాత్రం అసలు కాకూడదని స్పష్టం చేసింది. తాను ఇప్పటికే సినిమా రంగంలో ఉన్నానని, ఇంట్లో మరోసారి అదే ప్రొఫెషన్ అవసరం లేదని చమత్కారంగా వ్యాఖ్యానించింది. అంతేకాదు,

తన జీవిత భాగస్వామికి 100 ఎకరాల పొలం ఉండాలి అంటూ చెప్పిన మాటలు ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వ్యవసాయం, పల్లెటూరి వాతావరణం అంటే తనకు చాలా ఇష్టమని తెలిపింది.

ఇక ఇంటి పనుల విషయంలో కూడా మీనాక్షి తన స్టైల్‌లో కండిషన్స్ పెట్టింది. వంట చేయడం, బట్టలు ఉతకడం, ఐరన్ చేయడం వంటి పనులు రావాలని చెప్పి నవ్వులు పూయించింది. అబ్బాయికి గతంలో బ్రేకప్స్ ఉన్నా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే పొడవుగా ఉండాలని మాత్రం కచ్చితంగా చెప్పింది. రోజుకు రెండు మూడు సార్లు లవ్ ప్రపోజ్ చేస్తూ, గిఫ్ట్స్ ఇచ్చే వ్యక్తే తన 'రాజు' అంటూ సరదాగా పేర్కొంది. ఇటీవల కొంతకాలంగా మీనాక్షి చౌదరికి టాలీవుడ్ హీరోలతో ప్రేమాయణం ఉందంటూ పలు రూమర్స్ వినిపించాయి. అయితే వాటన్నింటినీ ఆమె ఖండిస్తూ, పూర్తిగా అబద్ధమని కొట్టి పారేసింది. ప్రస్తుతం తన పూర్తి ఫోకస్ సినిమాలపైనే ఉందని స్పష్టం చేసింది. 'అనగనగా ఒక రాజు' సినిమాతో పాటు మీనాక్షి చౌదరి ఇతర భాషల్లోనూ బిజీగా ఉంది. కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్న 63వ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే తమిళంలో 'వృషకర్మ' అనే చిత్రంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది.



# ది రాజాసాబ్ సంక్రాంతి దూకుడు

## నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరిక

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ నటించిన లేటెస్ట్ హారర్-కామెడీ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. మారుతి దర్శకత్వంలో జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్




టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా మిక్స్‌డ్ టాక్ కలెక్షన్లపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేకపోయింది. తాజాగా ఈ సినిమా నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో అధికారికంగా అడుగుపెట్టింది. విడుదలైన మొదటి రోజే రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ప్రభాస్, తాజాగా నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 201 కోట్ల గ్రాస్ మార్కును అందుకున్నారు. సోమవారం వసూళ్లలో కొంత తగ్గుదల కనిపించినప్పటికీ ఓవరాల్‌గా సినిమా ఇంకా నిలకడగా కొనసాగుతోంది. సినిమాపై విమర్శకుల నుంచి, సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ప్రభాస్ క్రేజ్ ముందు అవేవీ నిలవడం లేదు.

## శివ యాదవ్‌కు లక్ష్మారెడ్డి పరామర్శ

**మొహబత్ నగర్ లో కాంగ్రెస్ కార్యకర్త ఇంట్లో కేఎల్ఆర్**



మహేశ్వరం, అక్షిత ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మొహబత్ నగర్ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ. పార్టీ కోసం నిరంతరం శ్రమించే యువ నాయకుడు, దివ్యాంగుడు శివ యాదవ్ ను పరామర్శించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇటీవల మూడు చక్రాల బండి స్లీప్ కావటంతో మణికట్టు వద్ద గాయమైనది. కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్న, శివ యాదవ్ నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

పిల్లలు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో శివ యాదవ్ బాగా కష్టపడి పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశారని కేఎల్ఆర్ కితాబు ఇచ్చారు. త్వరగా కోలుకోవాలని. మళ్లీ పార్టీకి తనదైన సేవ చేయాలని యాదవ్ ను లక్ష్మారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం ఇప్పించాలని ఆర్డీవో కార్యాలయంలో అర్ధనగ్న ప్రదర్శన

**గౌరవెల్లి ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన రైతు ఆవేదన**

**ఇప్పటికైనా నష్టపరిహారం ఇప్పించకపోతే చావే శరణ్యం అంటున్నా రైతు**

హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి




హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం గౌరవెల్లి ప్రాజెక్టు పనులలో భాగంగా భూమి కోల్పోయిన రైతు నందారపు సంపత్ మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన చేపట్టాడు గౌరవెల్లి ప్రాజెక్టులో 2016లో భూమి కోల్పోయిన ఇంతవరకు నష్టపరిహారం అందించలేదని దీనిపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో గతంలో కూడా ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని ఆయన అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో ఎకరా 10 గుంటల భూమి కోల్పోయానని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు రెవిన్యూ అధికారులు పూర్తిగా సర్వే చేసి నా తండ్రి పేరు మీద ఉన్న ఎకర పది గుంటలు నిజమేనని తేలిన తర్వాత కూడా రెవిన్యూ అధికారులు న్యాయం చేస్తామని ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఈ భూమిని ఇప్పటివరకు ఎవరికీ అమ్మకాలు గాని కొనుగోలు గాని జరపలేదని ఆయన అన్నారు. దీనిపై పూర్తి విచారణ జరిపి బాధితునికి న్యాయం చేయాలని గతంలో కూడా స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ రెవిన్యూ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతు సంపత్ ఆవేదన వ్యక్తం చేస్తూ బోరున విలపించాడు ఇప్పటికైనా నాకు న్యాయం చేయకపోతే పేద కుటుంబమైన నాకు దిక్కెవరని ఆత్మహత్యే శరణ్యం అని అన్నారు పూర్తి వివరాలతో కూడిన ఆధారాలు రెవెన్యూ అధికారుల దగ్గర ఉన్నాయని అవన్నీ చూసిన తర్వాత నాకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

## మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలి

**కైట్ ఫెస్టివల్‌లో జాగ్రత్తలు పాటించాలి**

**లేమూర్ గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి**



మహేశ్వరం, అక్షిత ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని లేమూరు గ్రామంలో. గ్రామ సర్పంచ్ ఎలుక మెఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని లేమూరు గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి కోరారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజను ఉపయోగించకుండా, సాధారణ దారంతోనే భద్రంగా పతంగులు ఎగరవేయాలని సూచించారు. అలాగే విద్యుత్ వైర్లు, భవనాల సమీప ప్రాంతాలకు దూరంగా ఉండి పతంగులు ఎగరవేయాలని, చిన్నారులను పెద్దలు తప్పనిసరిగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకుందాం అని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

## రేషన్ షాప్‌లో బియ్యం కేంద్ర ప్రభుత్వంది సోకు మాత్రం రాష్ట్రానిది

**రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



మహేశ్వరం, అక్షిత ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా, రాష్ట్రంలో రేషన్ షాపుల గురించి కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి సరికాదని పేర్కొన్నారు. రేషన్ షాప్ లలో ఇస్తున్నటువంటి బియ్యం, కేంద్ర ప్రభుత్వానిది 5 కిలోల బియ్యం, రాష్ట్ర వాట కేవలం 1కిలో మాత్రమే. ఈరోజు రేషన్ షాప్ లో బ్యాగుల పంపిణీ చేస్తున్నారు అందులో కేవలం ముఖ్యమంత్రి ఫోటో, ఉత్తంకుమార్ రెడ్డి ఫోటో, ఉప ముఖ్యమంత్రి ఫోటోలు మాత్రమే పెట్టడం కరెక్ట్ కాదని హెచ్చరిస్తున్నాం. రేషన్ షాపులలో నరేంద్ర మోడీ, ఫోటో పెట్టాల్సిందే అని కూడా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో తగిన పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నాం. రైతులను మభ్యపెట్టి రైతుబంధు ఎగనామం పెట్టిన నీకు మున్సిపల్ ఎలక్షన్లలో తగిన గుణపాఠం చెప్తారని కూడా హెచ్చరిస్తున్న ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## పేదలకు దుప్పట్ల పంపిణీ



నర్సంపేట, అక్షిత ప్రతినిధి:

పట్టణంలోని నిరుపేదలకు కీర్తిశేషులు గోక లక్ష్మి జ్ఞాపకార్థం శనివారం దుప్పట్లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ 320ఈ జిల్లా గవర్నర్ లయన్ గోకా నాగేశ్వరరావు, నీరజ దంపతులు తమ సొంత నిధులతో, ఓరుగల్లు-వరంగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

?ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చలి తీవ్రతతో ఇబ్బంది పడుతున్న అవసరార్థులను గుర్తించి తమ వంతు సాయం అందించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమంలో గోకా రామస్వామి, గోకా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోరమీసాల వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

**ఘన స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు, పూజారులు**

**స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్**

హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి



హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొత్తకొండ గ్రామంలో కొలువుదిరిన వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు స్థానిక బీజేపీ నేతలు కోలాటాలు, డప్పులతో ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి శ్రీ వీరభద్రస్వామిని దర్శించుకునేందుకు ఆలయం వద్దకు రాగానే టెంపుల్ నిర్వాహకులు, పూజారులు ఘన స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన బండి సంజయ్ అనంతరం వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. ప్రకృతితో ముడిపడిన ఈ పండుగను తెలుగు ప్రజలందరూ సంతోషంగా సంబురంగా జరుపుకుంటాం. విదేశీ సంస్కృతికి అలవాటుపడి మన సంస్కృతిని మర్చిపోతున్న ఈ తరుణంలో ముగ్గుల పోటీలు, సంక్రాంతి పోటీలు నిర్వహిస్తూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేయడం చాలా ఆనందంగా ఉంది.

కొత్తకొండ వీరభద్రస్వామి స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా రావడం ఆనవాయితీ. అందులో భాగంగా ఇక్కడికి వచ్చి స్వామి వారిని దర్శించుకున్న. కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల స్వామి వీరభద్రుడు. చాలా సందర్భాల్లో ఇవి నిరూపితమైంది. కోర మీసాల స్వామి కాబట్టి సమాజాన్ని నాశనం చేయాలనుకునేవాళ్లకు, చెడు ఆలోచనలు ఉన్న వాళ్లలో మార్పు తీసుకొచ్చే స్వామి వీరభద్రుడు. ఈ జిల్లా, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరినారు.

## గృహజ్యోతి లబ్ధిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు

**నెక్కొండ సర్పంచ్ పెండాల హరిప్రసాద్‌కు లేఖ అందజేత**

**రాష్ట్రంలో 52.82 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్**

**రూ. 3,593 కోట్ల భారాన్ని భరించిన ప్రభుత్వం**

నర్సంపేట అక్షిత ప్రతినిధి :



గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండాల హరిప్రసాద్‌కు విద్యుత్ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం పంపిన గ్రీటింగ్ కార్డును అందజేశారు.



?ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 52,82,498 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని సర్పంచ్ తెలిపారు. ఈ పథకం కింద ప్రజలు చెల్లించాల్సిన రూ. 3,593 కోట్లను ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లించిందని ఆయన వివరించారు. పండుగ వేళ లబ్ధిదారులందరికీ పేరుపేరునా శుభాకాంక్షలు తెలపడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల చరిత్రకు సీపీఐ నిదర్శనం

**దోపిడీపై తిరుగుబాటు నుంచే పార్టీ ఆవిర్భావం**

**18న ఖమ్మం సభను జయప్రదం చేయాలి**

**ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు**

నర్సంపేట అక్షిత ప్రతినిధి:




భారతదేశంలో కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా పుట్టిన తిరుగుబాటు స్వరమే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) అని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు పేర్కొన్నారు. బ్రిటిష్ వలస పాలనలో మిల్లు యజమానుల దోపిడీని, భూస్వాముల అణచివేతను ఎదిరిస్తూ కమ్యూనిస్టు ఉద్యమం దేశంలో ఊపిరిపోసుకుందని గుర్తు చేశారు.

స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులు ముందుండి నడిచారని, భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన అనేక ఉద్యమాలకు సీపీఐ దిశానిర్దేశం చేసిందని తెలిపారు. ప్రజల కోసం పోరాడటం కమ్యూనిస్టుల జీవన విధానమని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించే ఏ ప్రభుత్వాన్నైనా ప్రశ్నించే సత్తా ఈ పార్టీకే ఉందన్నారు. వందేళ్ల సుదీర్ఘ కాలంలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే సీపీఐ ప్రత్యేకత అని వ్యాఖ్యానించారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 18న ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభ రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వామపక్ష అగ్రనేతలు, సుమారు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నట్లు వివరించారు. వరంగల్ జిల్లా నుంచి వేలాదిగా తరలివచ్చి ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ ప్రజా పోరాట శక్తి ఏంటో చాటిచెప్పే వేదికగా మారుతుందని చెన్నకేశవులు స్పష్టం చేశారు.

## డిఫెన్సివ్ డ్రైవింగ్ తోనే రోడ్డు ప్రమాదాలకు చెక్...

**సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్....**

సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలను భాగస్వామ్యం చేయడం,తద్వారా రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడం కోసం పోలీస్ వ్యవస్థ పటిష్టంగా పని చేస్తోందని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ వెల్లడించారు.రోడ్డు నియమ నిబంధనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లాలో అరైవ్-అలైవ్ అనే కార్యక్రమం రోడ్డు భద్రతా ఉద్యమంగా తీసుకోవడం జరిగిందని అన్నారు.ఇందులో భాగంగానే మంగళవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధి దురాజ్ పల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఇంటి నుండి బయలుదేరి మరల ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలో ఉద్యమంలా నిర్వహిస్తామని దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిఐ కోరారు.ఈ సందర్భంగా ఎస్సై మహేష్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తామని చివ్వెంల పరిధిలో జాతీయ రహదారులు ఉన్నాయని వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రణాళిక ప్రకారం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మహేశ్వర్ కుమార్,ఎస్ఐ కనకరత్నం, అధికారులు,గ్రామ పెద్దలు, స్థానిక యువత పాల్గొన్నారు.

## గ్రామానికి వెళ్లే దారిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు



ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:

మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఆర్ అండ్ బి రోడ్డు నుండి గ్రామనికి వెళ్లే దారిలో నూతనంగా ప్రతి స్తంభానికి విద్యుత్ దీపాలు అమార్చి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసే క్రమంలో అందరూ కలిసి వచ్చి సహకరించాలని కోరారు. దశాబ్ద కాలంగా గ్రామంలోకి వెళ్లే దారిలో విద్యుత్ దీపాలు వెయ్యాలన్న కోరిక తీరడంతో గ్రామ ప్రజలు సర్పంచ్ ఉపేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏశబోయిన వెంకటేష్,వార్డ్ నెంబర్లు మాజీ సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య,దంతురి యాదగిరి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షిత న్యూస్ కథనానికి స్పందన

**సర్పంచ్ చేసిన పనికి వందనం**



వలిగొండ/ అక్షిత న్యూస్:

కొద్దిరోజుల కిందట అక్షిత న్యూస్ లో ప్రచురించిన పారిశుద్ధ్యం అస్తవ్యస్తం దోమల నివారణ చర్యలు శూన్యం అనే కథనంతో గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి మంగళవారం రోజున ప్రధాన కూడలిలో నిలిచిన మురుగునీటిని జెసిబి సహాయంతో గ్రామ సర్పంచ్ పల్లెర్ల అనూష, కార్యదర్శి జోగు సైదులు దోమల నివారణకు చర్యలు చేపట్టి అంతా శుభ్రం చేయడం జరిగింది. సమస్యను అధికారుల అందుకు తీసుకెళ్లి పరిష్కరించినందుకు అవిఘ్న న్యూస్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ అజయ్ కుమార్



నర్సంపేట అక్షిత ప్రతినిధి:

నెక్కొండ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలువురి కుటుంబ సభ్యులను నెక్కొండ మండల మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మంగళవారం పరామర్శించారు. పట్టణానికి చెందిన ఈదునూరి వెంకన్న, బండి కట్టయ్య, చల్ల రమ ఇటీవల మృతి చెందగా.. వారి నివాసాలకు వెళ్లిన అజయ్ కుమార్ మృతుల కుటుంబాలను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

?ఈ కార్యక్రమంలో కారింగుల సురేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరభద్రం, ఈదునూరి వెంకన్న, కోటిరెడ్డి, ఎండీ రఫీ, మూసిన మాధవ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాల ప్రారంభం

**జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**

**అరైవ్ అలైవ్ అనేది ఒక నినాదం కాదు ఉద్యమంలా సాగాలి**

**ప్రతీ కుటుంబం ఆనందముతో జీవించాలి**

**హెల్మెట్ చట్టం కాదు - ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని విధిగ దరించండి**

**నేటి నుండి జనవరి 24 వరకు ఈ అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాలు**



**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:**

దేశములోనే మెదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, డీజీపీ రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా "అరైవ్ అలైవ్" అనే ఒక వినూతన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో ఘనంగా ప్రారంభమయ్యాయి.జనవరి 13 నుండి 24 వరకు జరిగే ఈ ప్రత్యేక కార్యక్రమాలలో మొదటి రోజు జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సదస్సులో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ పాల్గొని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం డ్రైవర్లకు,ప్రజలకు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

నారాయణపేట జిల్లాలో ఈ మహత్తర కార్యక్రమం ఈ "ఒతీతీతిలవ ఒశ్రీతిలవ అనే కార్యక్రమం కేవలం ఒక నినాదం కాకుండా అందరిలో రోడ్డు ప్రమాదాలు నివారించే ఒక ఉద్యమంలా ముందుకు సాగాలి అని ప్రతి ఒక వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలనే వారి కుటుంబ సబ్యుల ఆశను తీర్చే కార్యక్రమం కావాలి. రోడ్డు ప్రమాద సంఘటనలో బాధితుల బాధలను,మరణం సంభవించిన వారి కుటుంబ సబ్యుల బాధలను, స్వయంగా తెలియచేశారు అని అలాంటి పరిస్తితి మరొక కుటుంబములో జరగకుండా మన అందరమూ రహదారి భద్రత నియమ నిబంధనలను పాటించవలసిన అవసరం ఉన్నదని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు యాధృచ్చికాలు కావు,అవి మన నిర్లక్ష్యం, అతివేగం,అజాగ్రత్త వల్ల జరుగుతాయి.హెల్మెట్ ధరించడం అనేది కేవలం చలానాలనుండి,చట్టం నుండి తప్పించుకోవడానికి కాదు, అది మీ ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని ప్రతీ ఒక్క వాహనదారుడు గ్రహించి విధిగ దరించాలి.

మద్య సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాద మరణాలు జరిగి ఎన్నో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడుతున్నాయి.ఆటో డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చే బాధ్యతను గుర్తుంచుకోవాలి. మొబైల్ వాడకం,ఓవర్ స్పీడ్, మరియు రాంగ్ దిశలో డ్రైవింగ్ ఎట్టి పరిస్తితులలో చేయవద్దని ఎస్పీ సూచించారు. అంతకు ముందు రోడ్ సేఫ్టీ పై రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులు,రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులతో స్వయంగా మాట్లాడించారు.వారి బాధ వర్ణనాతీతంగా ఉందని ఇలాంటి బాధలు ఎవరికి ఉండకూడదు అని అధికారులు తెలిపారు. అదేవిధంగా డాక్టర్లతో రోడ్డు ప్రమాదానికి గురైతే ఎలాంటి ఇబ్బందులు ఉంటాయి ట్రీట్మెంట్ తీసుకునే సమయంలో కోలుకోవడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది.డబ్బులు ఖర్చు అవుతాయని వాళ్లతో అవగాహన కల్పించి ఇలాంటి బాధలు ఎవరికి ఉండరాదని,మీ కోసం మీ కుటుంభ సబ్యులు ఇంటివద్ద ఎదురుచూస్తున్నారు అన్న విషయం గుర్తించుకొని జాగ్రత్తగా ప్రయాణాలు కొనసాగించండి అనే సందేశాన్ని ఇచ్చారు.

ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని ప్రతీ ఒక పోలీసు అధికారి విస్తృతంగా పాల్గొని అవగాహన కల్పించాలని ఇలా ఈ నెల 24 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి అని ఎస్పీ తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి,ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు.ప్రజలకు, వాహనదారులకు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని ప్రమాణం చేస్తూ ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, డీటి వో మెగా గాంధీ,ఆర్తో డాక్టర్ ప్రసాద్ శెట్టి,ప్రభుత్వ మార్చురీ డాక్టర్ తవ్ సిఫ్, ఎక్లాస్పూర్,జాజాపూర్ సర్పంచ్ లు ఆర్ టి ఎ మెంబర్ పోషల్ రాజేష్, ప్రజలు పాల్గొన్నారు.

## తలారి రాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఆర్థిక సహాయం చేసి,అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ**

**ఇల్లందు /అక్షత న్యూస్**



ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామ పంచాయితికి చెందిన తలారి రాములు గారు క్యాన్సర్ తో భాధపడుతూ గత కొద్ధి రోజుల క్రితం మరణించగా ఈరోజు వారి స్వగ్రుహానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి తెలిపి,10,000 రుపాయలు ఆర్థిక సహయం చేసి అండగా ఉంటానని హమి ఇచ్చిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ శ్రీ బానోత్ రాంబాబు కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి,కొత్త లింగాల గ్రామ సర్పంచ్ ఇట్టా శ్రీనివాసరావు,నాయకులు తోటకూరి శివయ్య,దమ్మాలపాటి సత్యనారయణ,పుచ్చకాయల వీరభధ్రం,యదపల్లి శేషగిరి రావు,కమటం వెంకటేశ్వర్లు,యుగేందర్ రెడ్డి,తోటకూరి శ్రీనివాసరావు,కొనకంచి రమేష్,బొందల వెంకటేశ్వర్లు,చింటూ తదితరులు ఉన్నారు.

## సూర్యాపేటలో ఉప్పల మల్సూర్ కాంస్య విగ్రహం పెట్టాలి.....

**తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాతాకుల ఈశ్వర్.....**



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**

మాజీ శాసన సభ్యులు,దివంగత నేత ఉప్పల మల్సూర్ కాంస్య విగ్రహాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యాతాకుల ఈశ్వర్ డిమాండ్ చేశారు.ఉప్పల మల్సూర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద మల్సూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు సూర్యాపేట శాసన సభ్యులుగా నిస్వార్ధంగా సేవలందించిన మహా నాయకుడు ఉప్పల మల్సూర్ అని కొనియాడారు.బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన ఉప్పల మల్సూర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీకేఎస్ అధికార ప్రతినిధి సిహెచ్ భాస్కర్,జిల్లా అధికార ప్రతినిధి బొజ్జ సంజయ్,ఎమ్మార్పీఎస్ నాయకులు వల్దాస్ జాని,యేసు, బచ్చలకూరి సైదులు,కుర్రి నాగయ్య,గాడేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా విషయంలో రైతులు ఆధైర్యపడవద్దు

**రెవెన్యూ అధికారులు సమయపాలన పాటించాలి**

**భూభారతి పెండింగ్ దరఖాస్తులు వేగవంతం చేయాలి**

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ హైమావతి**

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**



యాసంగి సీజన్‌లో రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని ఎస్ హాకా సర్వీస్ సెంటర్?2లో యూరియా పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్, జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని, అవసరమైన వెంటనే రైతులకు ఎరువులు అందిస్తున్నామని తెలిపారు. యాసంగి సీజన్‌లో రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా అన్ని కేంద్రాల్లో యూరియా బస్తాలు అందుబాటులో ఉంచామని చెప్పారు. రైతులు తమ పాస్‌బుక్‌తో వచ్చి యూరియా కార్డులు తీసుకోవాలని సూచించారు. ఒక్క ఎకరాకు రెండు బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. కౌలు రైతులు కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని, వారు సాగు చేస్తున్న భూమి పట్టాదారు పాస్‌బుక్ లేదా జిరాక్స్ తీసుకువస్తే యూరియా అందిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అనంతరం మిరుదొడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని రోగులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులు బలవర్ధకమైన ఆహారంగా రాగి జావా, మిల్లెట్స్ తీసుకోవాలని సూచించారు. యునాని వైద్య సేవలపై ఆరా తీసి, వృద్ధులను యునాని వైద్యం వైపు మళ్లించేలా విస్తృత ప్రచారం చేయాలని యునాని డాక్టర్‌ను ఆదేశించారు. చిన్న పిల్లల్లో వ్యాధులు నివారించేందుకు వ్యాయామం, యోగా, ధ్యానం, ప్రాణాయామం క్రమం తప్పకుండా నేర్పించాలని యోగ ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కూడా జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. తహసిల్దార్ అత్యవసర పనిమీద ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లినట్టు సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, కార్యాలయ సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహసంబంధాలు బలపడతాయని, యువత ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. రోజువారీ జీవనంలో ఎదురయ్యే ఒత్తిడిని జయించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, స్నేహపూర్వక వాతావరణంలో టోర్నమెంట్ నిర్వహించాలని కోరారు. క్రీడాకారులు మాట్లాడుతూ, టోర్నమెంట్‌లో ప్రథమ స్థానంలో రాణించిన వారికి రూ.5,000/- ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.2,500/- నగదు బహుమతులు అందిస్తున్న చైర్మన్ బక్కి వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. అలాగే క్రీడల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి, అక్బర్ పేట సర్పంచ్ కుమార్, రుద్రారం సర్పంచ్ చంద్రకళ కనకయ్య, ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం, వార్డు సభ్యులు కొండల్, ప్రవీణ్, శ్రీధర్, మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, ఇతర గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కళ్యాణ లక్ష్మి



**ఇల్లందు /అక్షిత న్యూస్**

ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో 60 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ మరియు రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరాలంటే ప్రజా పాలనలో కాంగ్రెస్ తోనే సాధ్యమని , ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీ సంక్షేమ పథకాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వ అందిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి తాసిల్దార్ సుధాకర్ ఎంపీడిఓ రవీందర్ డిసిసిబీ డైరెక్టర్ మల్లి బాబు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్లు పుచ్చకాయలవీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, డైరెక్టర్ భావు సింగ్ సర్పంచ్ గుగులోతుభూమిక, ఉప సర్పంచ్, మల్లెల వసంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్, వార్డు సభ్యులు వార్డు సభ్యులు శిలాసాగరపూనాగేశ్వరరావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో ఉద్యమకారుల బతుకు ఆగమేనా?

**నిజమైన ఉద్యమకారులను గుర్తించండి**

**మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్**



**వలిగొండ /అక్షిత న్యూస్:**

త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు ఆగమేనా అని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఆరోపించారు

**త్యాగాలు అంటేనే తెలంగాణ**

తెలంగాణ అంటేనే పోరాటాలు అలాంటి తెలంగాణ రాష్ట్రంలో విరోచితమైన పోరాటాలు చేసి పోలీసుల లాటిలు తూటలకు బెదరకుండా జైలు జీవితాలను అనుభవించి

రాష్ట్రాన్ని సాధించిన సాధకులు నేటికీ వారి జీవితాలు చింద్రమై రోడ్డున పడ్డారు తెలంగాణ వ్యతిరేకులు భోగాలు అనుభవిస్తున్నారు ఇవన్నీ చూసిన ఉద్యమకారులు గత ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి ఉద్యమకారుల పాత్ర కీలకమని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తాం:కెంపు,కంకటి

**వేంసూరు నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**



మంగళవారం ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమావేశం స్థానిక రైతువేదిక సమావేశ మందిరంలో జరిగింది.ఈ సమావేశంలో జర్నలిస్టు సంఘాలకతీతంగా ప్రెస్ క్లబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షునిగా తిరిగి రెండో సారి కెంపు రాజు(నమస్తే తెలంగాణ దినపత్రిక),కనీకటి రాఘవ(నవ తెలంగాణ దినపత్రిక) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

వీరికి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కెంపు,కంకటి లు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సమస్య తలెత్తినప్పుడు సంఘాల బేధం లేకుండా పని చేస్తామని,అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,విశ్రాంత జర్నలిస్టులకు నెలకు 10 వేలు పింఛను ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో:బింగి రామకృష్ణ(ఆంధ్రజ్యోతి), గోపి(సాక్షి),మహమ్మద్ బుర్హానుద్దీన్(మన తెలంగాణ), మహమ్మద్ బుడే (సూర్య), మల్లేశ్వరరావు(మెట్రో)లు పాల్గొన్నారు.

## 200విద్యుత్ యూనిట్ల వినియోగదారులకు గృహజ్యోతి సర్టిఫికెట్ల అందజేత

**హైదర్ నగర్ ఏ ఈ బి.మాధురి..**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ 123 డివిజన్ లో ఉన్న స్థానిక నందమూరి నగర్, హైదర్ నగర్, రామ్ నరేష్ నగర్ ప్రాంతాలలోని పలు ఇండ్ల యజమానులకు ఏ ఈ మాధురి,ఎల్ ఎస్ ఆర్ శర్మ తో పాటు లైన్ ఇన్స్పెక్టర్ మహంకాళి లు కలిసి గృహజ్యోతి సర్టిఫికెట్లను ఆయా వినియోగదారుల వద్దకు మంగళవారం నాడు సంక్రాంతికి ప్రత్యేక ఆహ్వానితులు గా ఓల్డ్ విలేజ్ తో పాటు కాలనీలలోని స్థానికులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి 200 యూనిట్లకి మించకుండా విద్యుత్ వాడిన వినియోగదారు లకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గృహ జ్యోతి సర్టిఫికెట్లను అందజేసినట్లు ఏఈ బి.మాధవి మీడియా వారికి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కొనసాగుతూ వస్తుంది అని వారు పేర్కొన్నారు. బాగా ఈ ప్రభు త్వంలో ఎన్నికల సమయంలో కొన్ని ఇచ్చిన హామీలను ప్రజలకు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నట్టు ప్రతి ఒక్కరికి తెలిసేందుకు ముఖ్యంగా ఉచిత బస్సు సౌకర్యము, 200 యూనిట్ల వరకు ప్రతి ఒక్క నిరుపేదలకి మధ్యతరగతి కుటుంబాలకు గృహజ్యోతి పథకం ఎంతో ఉపయోగము గా ఉంటుందని బి.మాధురి అక్కడికి వచ్చిన వినియో గదారులను ఉద్దేశించి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన ఇళ్లలోకి వెళ్లిన సిబ్బంది వినియోగదారులతో మాట్లాడి వారి మీటర్ కు ఉన్న మెయిన్ నెంబర్ తెలియజేస్తూ వాటితో నే వినియోగదారులకు గృహజ్యోతి పథకము ఇవ్వడం జరిగిందని తెలిపారు.అయితే నియోజక వర్గంలో రెండు వందల యూనిట్లు మించని వినియోగదారులు ఎంతమంది తేలుతారో ఈ ఇచ్చిన సర్టిఫికెట్ల ఆధారంగా తెలిసి వస్తుందని వారు పేర్కొన్నా రు.ప్రతివారు తమ మీటర్ నంబర్ తీసు కొచ్చి గృహ జ్యోతి పథకము పేపర్ను తీసుకెళ్లాల్సిందిగా హైదర్ గర్ ఏ ఈ విజ్ఞప్తి చేశారు.

## పి.ఎ.సి చైర్మన్ అరికెపూడి గాంధీచే శ్రీ శ్లోక చిట్ ఫండ్, మార్స్ డెవలపర్స్ రిసార్ట్ డైరీ ఆవిష్కరణ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శ్రీ రామ్ నగర్ ఏ, బ్లాక్ కి చెందిన మేడిశెట్టి రాము పటేల్ మాధవి పటేల్ దంపతులకు చెందిన శ్రీ. శ్లోక చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, మార్స్ డెవలపర్స్, మార్స్ రిసార్ట్ అండ్ పిక్ నిక్ వరల్డ్ వారి నూతన సంవత్సర డైరీ ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పి. ఎ. సి చైర్మన్ అరికెపూడి గాంధీ, స్థానిక కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, శ్రీ. శ్లోక చిట్ ఫండ్, మార్స్ డెవలపర్స్ , మార్స్ రిసార్ట్ అండ్ పిక్ నిక్ వరల్డ్ సంస్థల యాజమాన్యం మేడిశెట్టి రాము మాధవి పటేల్ దంపతుల కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ రంగంలో నిలదొక్కుకునీ మరిన్నీ శాఖలుగా విస్తరించి వినియోగదారుల మనసులు గెలుచుకొని ఆర్థికంగా సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీరామ్ నగర్ ఎ బ్లాక్ మాజీ అధ్యక్షుడు కె. శివకుమార్, నర్సింహ రెడ్డి, రాము పటేల్, మాధవరావు, ప్రసాద్ రావు, చంద్ర మౌళి, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్రావు, వెంకట్ రెడ్డి, వెంకట రమణ, రంగారెడ్డి, మాధవ రెడ్డి, రెహమాన్, పాత్రుడు, బొర్రా పుల్లయ్య, మహేందర్ సింగ్, డాక్టర్ మల్లేష్, సోమయ్య, రఫీ, టీవీ నారాయణ, తిరుపతి, ఖాసీం పిరా, లక్ష్మణ్ రావు, ఎల్లారెడ్డి, ఓబుల్ రెడ్డి, వేణు, రంగ సాయి, సింహాద్రి, శివ, ఒడేశ నారాయణ, బంగారు రెడ్డి, ఉన్ని, నాయర్, వెంకట నారాయణ, గణేష్, శ్రీ రాములు, మహిళలు మాధవి, విజయ లక్ష్మీ,ఆదిలక్ష్మి, వాణి, మాయ, నారాయణమ్మ, దేవిక, వరాలు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక
General
నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్
జనరల్



ఇంటర్‌డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్(ఐపీఎఫ్) పెద్దపల్లి జిల్లా కార్యవర్గ నూతన కమిటీకి ప్రెసిడెంట్‌గా ఎన్నికైన ఎం మహిపాల్ రెడ్డికి సన్మానం చేసిన ఎన్‌బిడిఎస్ యూత్

గోదావరిఖని, అక్షిత ప్రతినిధి:

# ప్రతి బస్సు బస్టాండ్‌లోకి వచ్చి వెళ్లాలి

**తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్**

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**

ఆర్టీసీ డిపోలకు సంబంధించిన ఏ బస్సులు అయినా తిరుమలగిరి మండల కేంద్రంలోని బస్టాండ్ లోకి వచ్చి వెళ్లాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గంలోని తిరుమలగిరి పాత గ్రామంలో ఉన్న బస్ స్టాండ్ ని ఆయన సూర్యాపేట డిపో మేనేజర్ ఊటుకూరి సునీతతో కలిసి పునః ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో తిరుమలగిరి నుండి వచ్చి వెళ్తున్న బస్సులు బస్టాండు లోనికి రాకపోవడంతో నిరుపయోగంగా మారిందన్నారు. ఇట్టి బస్టాండ్ ని నేడు ఉపయోగంలోకి తీసుకొచ్చి అన్ని డిపోలకు చెందిన బస్సులు వచ్చి పోయే విధంగా ఉండాలని కోరారు.









దినదినాభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి ఎక్స్ రోడ్డు నుండే అన్ని బస్ సర్వీసులు హైదరాబాద్ కు వెళ్తున్నాయని, అలా కాకుండా ప్రతి బస్సు పాత గ్రామంలో ఉన్న బస్టాండ్ లోకి వచ్చి వెళ్లాలని సూచించారు. బస్టాండ్ లో కావలసిన మౌలిక వసతులను త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ప్రయాణికులకు బస్సు డ్రైవర్, కండక్టర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్టాండ్ లో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు.బస్టాండ్ ఆవరణలోనే మూత్రశాలలు ఉన్నాయని, వాటిని రిపేరు చేయించి ప్రయాణికులు వాడుకునే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.బస్టాండ్ పక్కన కావలసిన దుకాణాలు ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్ సునీతకి తెలిపారు.త్వరలోనే పాత గ్రామానికి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని,ప్రతి బస్సు వచ్చి పోయేలాగా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. తిరుమలగిరి నుండి సూర్యాపేట వరకు నూతన బస్సును ప్రారంభించి పాత గ్రామం బస్టాండ్ నుండి తిరుమలగిరి ఎక్స్ రోడ్ వరకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి, తిరుమలగిరి మండలం కార్యనిర్మాణ అధ్యక్షులు జమ్మిలాల్ ,తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి,తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్,కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీనివాస్,నవీన్,చారి, రాము,యాదగిరి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్టపై జలసిరి.. భక్తుల ఆనందం

**లోకపల్లి తిమ్మప్ప (శ్రీ బాలాజీస్వామి)అభిషేకం కోసం...**

**డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి భగీరథ ప్రయత్నం**

**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:**



నారాయణపేట మండలం ఎక్లస్ పూర్ తిమ్మప్ప (బాలాజీ వెంకటేశ్వర స్వామి),నీ పవిత్ర జలాలతో అభిషేకించాలన్న తలంపుతో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అపర భగీరథ ప్రయత్నం చేశారు. లోకపల్లి తిమ్మప్ప స్వామి వెలిసినప్పటి నుంచి గుట్టపై నీటి వసతి లేదు. గుట్టపైకి భక్తుల సౌకర్యం కోసం కింది నుంచి పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు.అయితే ఇటీవల తిమ్మప్ప స్వామి నీ దర్శించుకున్న రాజ్ కుమార్ రెడ్డి ఎలాగైనా గుట్టపై నిటి వసతి కల్పించాలని గట్టి నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయం తీసుకున్న వెంటనే గత సంవత్సరం రెండు బోర్లు డ్రిల్లింగ్ చేయించారు.కానీ చుక్క నీరు పడలేదు.అయిన అపర భగీరథునిలా ఈ నెల 12న ఏకంగా తిమ్మప్ప స్వామి గుట్టపైనే బోరు డ్రిల్లింగ్ చేయించారు.2లక్షలతో 505 ఫీట్ల లోతుకు డ్రిల్లింగ్ చేయించారు. రాత్రి వరకు డ్రిల్లింగ్ చేయడంతో భగీరథ ప్రయత్నం ఫలించి పుష్క లంగా నీరు రావడంతో స్వామి వారీ అభిషేకం తో పాటు భక్తులకు నీటి వసతి కల్పించారు. తన భగీరథ ప్రయత్నం ఫలించడంతో డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.కాగా కొండ పైన నీరు లభ్యత కావడంతో ఆలయ అర్చకులు, గ్రామస్థులు, భక్తులు పరవశం చెందుతూ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.వచ్చే నెలలో తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు ఉ ఒడడంతో నీటి ఇబ్బంది తీరిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో మాణిక్ శాస్త్రి ఆలయ పూజారి, ఫౌండేషన్ సభ్యులు,గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, ఏం సంతోష్,మన్నె గోపాల్,రాజప్ప గౌడ్ నందకుమార్, నరసింహ నాయుడు, కృష్ణ యాదవ్, వెంకట్రావు, చేమకూర నగేష్, నాగురావు, గ్రామస్తులు పాల్గొన్నారు .

## తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి జిఎం చింతల



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు సత్తుపల్లి ఏరియా జెనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్.మంఖళవారం రోజు 13.01.2026 న సత్తుపల్లి పట్టణంలోని రాణి ఫంక్షన్ హాల్ నందు నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయితీ సర్పంచలను సన్మానించడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని, సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించడం జరిగింది. సత్తుపల్లి ఏరియా లో సింగరేణి కార్యకలాపాల గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సింగరేణి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునగాలలో సీఎం కప్-2026 టార్చ్ ర్యాలీ

**అక్షిత న్యూస్ మునగాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్?2026 కార్యక్రమంలో భాగంగా క్రీడాజ్యోతి టార్చ్ ర్యాలీని మునగాల మండలంలో ఘనంగా నిర్వహించారు.

మునగాల మండల క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రభుత్వ వైద్యశాల వరకు టార్చ్ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, క్రీడలను మరియు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎంస్ కప్?2026 ఒక చక్కటి కార్యక్రమమని తెలిపారు. ఈ పోటీల ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి మంచి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మినిస్టర్స్ కప్?2026ను విజయవంతం చేయాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ, మండల, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు అందరూ స్పందించి క్రీడాకారులను ప్రోత్సహించి, వారు ఉన్నత స్థాయి క్రీడలకు వెళ్లేలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గాయపడిన వారికి తక్షణమే సహాయం చేయాలని కోరారు. ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్గా పరిగణించి, ఆ సమయంలో సహాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం మహవీర్ అవార్డుతో పాటు రూ.25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్





**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్లపడకల్ నివాసి మోటం సాయిలమ్మ అనారోగ్యం కారణంగా స్వర్గస్తులయ్యారు. సాయిలమ్మ మరణ వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ వెంటనే స్పందించారు. వారి నివాసానికి చేరుకుని సాయిలమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారిని ఓదార్చారు.నిరుపేద కుటుంబానికి చెందిన సాయిలమ్మ అంత్యక్రియలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, సర్పంచ్ ప్రవీణ్ మానవత్వాన్ని చాటుకున్నారు. తన వంతు సాయంగా రూ.10,000 నగదును తక్షణ ఆర్థిక సాయం క్రింద కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ కి సాయిలమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని సన్మానించిన పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, శ్రీరాములు యాదవ్, జిల్లా అధ్యక్షులను సన్మానించిన వినోద్ రాథోడ్**

**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెండ్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు పడమటి తండా గ్రామ





సర్పంచ్ వినోద్ రాథోడ్ ఘనంగా స్వాగతం పలికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరియు శ్రీరాముల యాదవ్, జిల్లా అధ్యక్షులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, దేశ్య నాయక్, రవి నాయక్, భాస్కర్, సురేష్, మోహన్, తో పాటు గ్రామంలో ఉన్న బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## 'అరైవ్ - ఎలైవ్' నిరంతర రోడ్డు భద్రతా ఉద్యమం - ఎస్పి నరసింహ

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :**

రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా పేర్గాంచడం కోసం పౌరులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ పిలుపునిచ్చారు.'అరైవ్ – ఎలైవ్' (సురక్షిత గమ్యం – సజీవ ప్రయాణం) అనేది కేవలం ఒక్క రోజుకే పరిమితం కాదని,ఇదొక నిరంతర సామాజిక ఉద్యమమని ఎస్పీ స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కేంద్రంలో కిరాణా మర్చంట్ హాల్ నందు నిర్వహించిన రోడ్డు భద్రతా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అరైవ్ – ఎలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు.రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు,ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పౌరులు బాధ్యతగా ఉండడం, ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యాలను చేరుకోవడం లక్ష్యంగా రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో అరైవ్ – ఎలైవ్ అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం,ప్రతి కాలనీ,ప్రతి మండలంలో పోలీసులు పౌరుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత పట్ల పౌరులకు విస్తృత అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తామని అన్నారు.డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని వ్యక్తం చేశారు.వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతక మవుతోందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా,వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,లేనిపక్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు.కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలని,రాంగ్ రూట్ డ్రైవింగ్,ఓవర్ లోడింగ్ మృత్యువుకు



ఆహ్వానం పలకడమేనని అన్నారు.మద్యం సేవించి వాహనం నడిపేవారి పట్ల రాజీలేని కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే పౌరులను 'రహవీర్' (రహదారి హీరో) అని ఆయన అభివర్ణించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రజలు బాధ్యతగా మెలగాలని ఎస్పీ కోరారు.అనంతరం రోడ్డు భద్రత పట్ల ఆటో డ్రైవర్లు, విద్యార్థులు,పౌరులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్,ఇంచార్జ్ ఆర్టీవో జయప్రకాష్ రెడ్డి,పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,ఆర్టిసి డిఎం ఊటుకూరి సునీత,జిల్లా ఆస్పత్రి ఆర్ఎంఓ గీతావాణి,ఆర్ఐఓ ప్రశాంతి,ఎస్ఐలు సాయిరాం, ఏడుకొండలు,మహేందర్, ఐలయ్య,వెంకన్న సిబ్బంది ఉన్నారు.

## హుస్నాబాద్‌లో క్రికెట్ ఆడిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**క్రీడాకారులతో సరదాగా ముచ్చటించిన కేంద్రమంత్రి**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి**

ఆటలు ఆడడం ద్వారా మనలో మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చని ఆటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని క్రీడలను ప్రోత్సహించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వెళుతున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గమధ్యలోని హుస్నాబాద్ లోని మల్రి ఎక్స్ రోడ్ సమీపంలో కొద్దిసేపు యువకులతో కలిసి క్రికెట్ ఆడారు. "యూనిటీ కప్ క్రికెట్ టోర్నమెంట్" పేరుతో బల్లునాయక్ తండా, జిల్లెల గడ్డ, మిర్జాపూర్, వంగరామయ్య పల్లి గ్రామాలకు చెందిన యువకులు జట్లుగా ఏర్పడి క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నారు. వందలాది మంది ఈ క్రికెట్ పోటీలను వీక్షించేందుకు వచ్చారు. అటువైపు వెళుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కాన్వాయ్ ను చూసిన యువకులంతా అక్కడికి రావడంతో వెంటనే దిగిన బండి సంజయ్ వారితో కలిసి క్రికెట్ గ్రౌండ్ కు నడుచుకుంటూ వెళ్లారు. క్రికెట్ పోటీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. యువకుల కోరిక మేరకు క్రికెట్ పిచ్ వద్దకు వచ్చారు. క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న యువకులు బౌలింగ్ చేయగా బండి సంజయ్ బ్యాటింగ్ చేశారు. రెండు బంతులను బౌండరీ లైన్ దాటించారు. ఎలాంటి గొడవ లేకుండా



ప్రశాంతంగా క్రికెట్ ఆడుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సంజయ్ ఆటగాళ్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్ బాబు హుస్నాబాద్ బిజెపి మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ బిజెపి నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది

**దామరగిద్ద ఎస్సై రాజు**

**క్రీడలతో యువకుల అభివృద్ధికి దోవదపడుతుంది**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:**

దామరగిద్ద మండల పరిధిలో నీ అయ్యవారిపల్లి గ్రామం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంబానికి ముఖ్య అతితులుగా దామరగిద్ద ఎస్సై రాజు హాజరై ప్రారంభినీచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాలు అనేవి ప్రతి యువకునికి రోజువారీ దినచర్యలో భాగం కావాలని అన్నారు.శారీరక మానసిక ఆరోగ్యాన్నిస్తాయని అన్నారు. యువకులు విద్యార్థులు క్రీడాలతో పాటు చదువు పట్ల శ్రద్ధవహించాలని అదే విదంగా మీ తల్లి తండ్రులకు మీ సొంత గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని అన్నారు.కార్యక్రమం లో సర్పంచులు లాలప్ప, అరుణ్, మాజీ ఎంపీటీసీ అంజిలయ్య గౌడ్, ఉప సర్పంచులు మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటయ్య, బాల్ రెడ్డి,భాస్కర్ గౌడ్, బలవర్ధన్ రెడ్డి, బసంత్ రెడ్డి, శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కార బాటలో విద్యుత్ శాఖ అధికారులు





**నారాయణపేట, అక్షిత ప్రతినిధి:**

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సింగార్ బేస్,శ్రీనగర్ కాలనీ,శ్యాసన్ పల్లి రోడ్డులో ప్రజల విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖామంత్రి భట్టి విక్రమార్క ఆదేశానుసారం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.కాలనీలోని ఇంటింటికి తిరిగి విద్యుత్ సరఫరా, ఓల్టేజి తదితర సమస్యలను ఆడిగితెలుసుకొన్నారు.అదేవిదంగా సరస్వతి నగర్ లో సుమారు 130 ఇళ్లు ఉన్నా విద్యుత్ సదుపాయాలు లేక ఇబ్బందులను ఎదుకొంటున్నామని, కాలనీ లోని అన్ని వీదులకు 45 విద్యుత్ స్తంభాలు అవసరమున్నాయని అధికారులకు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే అక్కడికక్కడే పరిష్కరించే దిశలో ప్రజాబాట కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్ ఈ నవీన్ కుమార్,డి ఈ నర్సింగ రావు,ఏ ఈ మహేష్ కుమార్ గౌడ్ లైన్ మెన్లు, జిల్లా విద్యుత్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షుడు పోలేమోని కృష్ణ కాలనీ వాసులు లక్ష్మీ కాంత్,వెంకట్రామరెడ్డి, శివారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073